
# క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**




2లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 30, ఆగష్టు 2023 | 16 పేజీలు




2 లో..

- కలిసొచ్చే పార్టీలతో ఆందోళన
- సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో ముందుకు
- నిరుద్యోగ సమస్య నిర్మూలించాలి
- నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలి
- హామీల అమలుకు ఎమ్మార్వోలకు వినతి

# నిరసనలకు.. సీపీఎం సమాయత్తం

**ప్రభాతవార్త, సూర్యాపేట ;** సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిపిఎం సమాయాత్త మవుతుంది. ఈ మేరకు పార్టీ అధిష్టానం కార్యాచరణ రూపొందించింది. మునుగోడు ఉప ఎన్నికల సందర్బంగా అధికార బిఆర్ఎస్‌తో చేతులు కలిపిన సిపిఎం ఈ నెల 21న సీఎం కెసిఆర్ రాష్ట్రంలో 115 స్థానాలకు టిక్కెట్లు ఖరారు చేసిన మరుక్షణం నుండి బిఆర్ఎస్‌తో సీపీఎం తెగదెంపులు చేసుకున్న సంగతి తెలిసిందే. జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సీపీఎం అగ్రనాయకత్వం ఆదేశించడంతో కార్యాచరణలో నిమగ్నమయ్యారు.

ఒక వైపు కేంద్ర ప్రభుత్వం మరో వైపు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని నిరుద్యోగ సమస్య నిర్మూలించాలని సిపిఎం నిరసన బాట పట్టనుంది. పేద ప్రజల పక్షాన నిలబడి ఎర్రజెండా చేతబట్టి సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏ సమస్య వెలుగులోకి వచ్చినా మీదేసుకుని మేమున్నామంటూ ముందుకు వచ్చి భుజం తట్టి ధైర్యం చెప్పి ఆందోళనలకు మద్దతు ఇస్తుంది సిపిఎం పార్టీ. గ్రామపంచాయితీ కార్మికులు, విఆర్ఎలు, పంచాయితీ కార్యదర్శులు మరికొన్ని సంఘాలు సమస్యల సాధనకు ఉద్యమించగా సంఘీబావం తెలిపి వారి పక్షాన నిలబడి పాలకుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంలో సిపిఎం ముందుంటుందనేది జగమెరిగిన సత్యం. అధికారం కోసం తామెప్పుడూ



2లో...

# వ్యవసాయ అధికారులు, బ్యాంకర్‌లు సమన్వయంతో పనిచేయాలి

**: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: ప్రభుత్వం జిల్లాకు విడుదల చేసిన రూ. 468కోట్లు రుణమాఫీ రైతులకు సెప్టెంబర్ 15లోగా రైతు బ్యాంకుకు వెళ్ళి నగదు విత్‌డ్రా చేసుకునేలా వ్యవసాయ అధికారులు, బ్యాంకర్‌లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం జల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏడిలు, మండల వ్యవసాయ అధికారులు,ఉద్యాన శాఖ, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సిసిలు ఏపియంల సహకారంతో సంబంధిత రైతులను బ్యాంకుల వద్దకు తీసుకెళ్ళి ఆయా బ్రాంచిల వారీగా ఉన్న రైతులతో మాట్లాడి బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతు రుణం రెన్యూవల్ లేదా కొత్త పంటరుణం తీసుకునేలా ప్రభుత్వం

# గురుకుల విద్యార్థిని.. ఆత్మహత్యాయత్నం

- హాస్టల్ భవనంపై దూకడంతో తీవ్ర గాయాలు
- విషయం బయటకు పోకుండా కప్పి ఉంచినప్రిన్సిపాల్
- జిల్లా కేంద్రంలో ఘటన



2లో...

**నల్లగొండటౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త**

గురుకుల హాస్టల్ విద్యార్థిని హాస్టల్ భవనంపై దూకి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఆ విద్యార్థినికి బలమైన గాయాలు తగలడంతో ఆ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో ఈ విషయాన్ని బయటకు పోకుండా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.

నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు మామిళ్లగూడెంకు చెందిన కోరె వెన్నెల కేంద్రంలోని ఎస్ఎల్‌బిసిలో ఉన్న గంధంవారిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. సోమవారం రాత్రి తోటి విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో వెన్నెల కాలేజీ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ప్రమాదంలో అమ్మాయికి కాళ్లు,

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై చర్యలు

**ఎపిక్ కార్డుల జారీలో సత్వర చర్యలు చేపట్టండి**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్**

2లో...



# జోరుగా మట్టి రవాణా

- -ప్రశ్నిస్తే అనుమతులు ఉన్నాయని సాకులు
- -సమాచారం అందిన వెంటనే రవాణా నిలిపివేసిన అధికారులు
- -అనుమతి పత్రాలను పరిశీలించిన తరువాతే రవాణా చేయాలని ఆదేశం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట మండలం మాసాపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని పట్టా భూమిలో నుండి వైటీడీ డెవెలప్‌మెంట్ కాంట్రాక్టర్స్ అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తూ యాదాద్రి దేవస్థానం పరిధిలోని



2లో...

# నిరసనలకు సిపిఎం సమాయత్తం

**(మొదటి పేజీ తరువాయి..)**

పాకులాడలేదని ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం నాయకులు బహిరంగ వేదికల్లో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. సిపిఎం చేపట్టిన ఉద్యమాలు చరిత్రను పరిశీలిస్తే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుంది. ఈ నేపథ్యంలో ప్రజల, యువత సమస్యల పరిష్కారంలో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిపిఎం సమాయత్తమవుతుంది. ఈ మేరకు పార్టీ అధిష్టానం కార్యాచరణ రూపొందించింది. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా అధికార బిఆర్ఎస్‌తో చేతులు కలిపిన సిపిఎం ఈ నెల 21న సీఎం కెసిఆర్ రాష్ట్రంలో 115 స్థానాలకు టిక్కెట్లు ఖరారు చేసిన మరుక్షణం నుండి బిఆర్ఎస్‌తో సీపీఎం తెగదె పులు చేసుకున్న సంగతి తెలిసిందే. జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సీపీఎం అగ్రనాయకత్వం ఆదేశించడంతో కార్యాచరణలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే రాష్ట్రంలో సైతం సీపీఎం నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుంది. దేశంలో మొదటి నుండి బిజెపిని సిపిఎం వ్యతిరేకిస్తుంది. రాష్ట్రంలో బిఆర్ఎస్‌తో ఉన్న సంబంధాలు కాస్త తెగిపోయాయి. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సీపీఎం పోరుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలవడంతో తమ శక్తి ఏమిటో నిరూపించేందుకు, పాలకుల వైఫల్యాలను ప్రజలకు తెలియపరిచేందుకు నిరసనలు చేపట్టనుంది. అధిక ధరలకు వ్యతిరేకంగా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కలిసొచ్చే శక్తులను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఎం నాయకులు పేర్కొనా న్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి తొమ్మిదేళ్ల కాలంలో కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ప్రజలకు తెలియపర్చనున్నారు. తెలంగాణ విలీనం సందర్భంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలను కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తామని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనంటున్నారు. కేంద్రంలోని బిజెపి దేశ చరిత్రనే మార్చేందుకు కుట్రలు చేస్తుందని, అందుకు సంబంధించిన విషయాలను నిరసన కార్యక్రమాల్లో ప్రజలకు తెలియజేసి చైతన్యవరచనున్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూమి, దొరల వెట్టి చాకిరీ నుండి నాలుగు వేల గ్రామాలకు విముక్తి జరిగిన విషయాలను కూడా ఈ కార్య క్రమంలో తెలియజేయనున్నారు. దున్నే వాడికే భూమి, కౌలుదారులకు రక్షణ చట్టం, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం, పౌర హక్కులు వచ్చాయని గుర్తు చేయనున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో ముందుకెళ్లి ప్రజలను చైతన్యపరచి మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. తెలంగాణ గడ్డ మీద బిజెపి పార్టీ భావజాలాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నందున నిరసన కార్యక్రమాల్లో ప్రజలకు వివరించనున్నారు. గత నాలుగైదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూ వచ్చాయే తప్ప తగ్గలేదు. సామాన్య ప్రజానీకానికి పెరిగిన ధరలు అ ందుబాటులో లేవు. వారి జీవనం కూడా భారంగా పరిణమించింది. మరో వైపు పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయి. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ వచ్చాయి. దీంతో వాహనదారులపై మోయలేని భారం పడింది. ఈ అంశాలన్నింటిని నిరసన కార్యక్రమాల్లో సీపీఎం ప్రజలకు తెలియపరచనుంది. ఏది ఏమైనప్పటికీ సీపీఎం కూడా పోరుబాట పట్టి కలిసొచ్చే పార్టీలతో ఆందోళనలు ఉద్ధృతం చేసి తమ సత్తా నిరూపించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. జరగబోయే ఎన్నికల్లో సైతం గట్టి పోటీ ఇచ్చేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంటుంది.





# జోరుగా మట్టి రవాణా

**(మొదటి పేజీ తరువాయి..)**

కొండ కింద గల బస్టాండ్ సమీపంలో వైటీడీఏ డెవలప్‌మెంట్‌కు ఆ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. తవ్వకాలు జరపడానికి పూర్తిగా పర్మిషన్‌లు ఉన్నాయని, సంబంధిత ఆర్డీవో, తహసిల్దార్‌ల అనుమతులతోనే తవ్వకాలు జరుగుతున్నట్లుగా వైటీడీఏ కాంట్రాక్టర్‌లు చెబుతున్నారు. కాగా ఈ అక్రమ తవ్వకాలపై యాదగిరిగుట్ట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావులను వివరణ కోరగా స్పందించిన రెవెన్యూ అధికారులు తవ్వకాలు జరుగుతున్న స్థలానికి చేరుకుని తాత్కాలికంగా తవ్వకాలు జరుపుతున్నటువంటి హిటాచిని, టిప్పర్‌ను ఆపుతూ అక్కడి నుండి పంపిస్తూ ఇక్కడ తవ్వకాలు జరగడానికి మీ దగ్గర ఉన్నటువంటి పర్మిషన్‌లు ఏవైతే ఉన్నాయో .. వాటిని సంబంధిత యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో చూపించిన తరువాత తవ్వకాలు జరుపుకోవాలని ఆదేశించారు.

**-యాదగిరిగుట్ట మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా**



మాసాపేట గ్రామంలోని పట్టా భూములలో నుంచి గత కొద్దిరోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి అని సమాచారం అందిన వెంటనే సంబంధిత ఆర్ఐని ఘటనా స్థలానికి పంపించగా అక్కడ జరుగుతున్నటువంటి తవ్వకాలను చూసి తవ్వకాలు జరుపుతున్న వారితో మాట్లాడగా వారు తవ్వకాలు జరపడానికి పర్మిషన్లు ఉన్నాయని తెలపడంతో వారి దగ్గర ఉన్నటువంటి పర్మిషన్‌కు సంబంధించిన కాగితాలు తీసుకుని వచ్చి సంబంధిత యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో పొందుపరవారని, ఎమ్మార్వోకి చూపించిన తర్వాత తవ్వకాలు జరుపుకోవాలని చెప్పి, తాత్కాలికంగా అక్కడ నుంచి వాహనాలను పంపించామని, వారి దగ్గర పర్మిషన్‌కు సంబంధించిన కాగితాలు చూపించకుండా పర్మిషన్ లేదని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని భారత క్రీడా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ధ్యాన్‌చంద్‌కు దక్కుతుందని, ఆయన క్రీడా స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని, వచ్చే ఏడాది సూర్యాపేటలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభమవుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్‌సిసి విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌తో స్వాగతం పలికారు. గెలుపు, ఓటమి ధైర్యసాహసాలకు ప్రతీకలని మంత్రి పేర్కొన్నారు. శారీరక దారుఢ్యానికి, స్నేహభావానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. సూర్యాపేట రానున్న రోజుల్లో క్రీడా హబ్‌గా మారుతుందన్నారు. యువత క్రీడారంగం పట్ల ఆసక్తి పెంచేలా త్వరలో క్రీడా పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు రవీందర్‌రెడ్డి, మల్లిఖాంబ, వెంకటరెడ్డి, మహ్మద్, కోటేశ్వరరావు, వంశీ, కళ్యాణ్, వీరన్న, సమతలను మంత్రి సన్మానించారు. ప్రశంసాపత్రాలు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులు, బ్యాంకర్‌లు సమన్వయంతో పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

విడుదల చేసిన రుణ మాఫీ వద్దకు చేరాలని సూచించారు. వ్యవసాయశాఖ ఏడీలు ప్రతి రోజు మండల వారీగా, ఏఈఓ వారీగా, ఎల్‌డియం బ్యాంక్ బ్రాంచ్ వారీగా రిపోర్ట్ చేయాలని కోరారు. వానాకాలం సీజన్‌లో గత సంవత్సరంతో పోలిస్తే వర్షపాతం తక్కువగా ఉన్నందున 86వేల ఎకరాలలో సాగు తగ్గిందని వరి,పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా పప్పులు, కూరగాయలు, ఎండు మిర్చి,ఆయిల్‌పామ్,పచ్చి ఎరువుసాగు చేసేలా ప్రణాళిక సిద్ధం చేసి సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్,ఎల్‌డియం శ్రామిక్, డిఆర్‌డిఓ కాళిందిని, ఉద్యాన శాఖ అధికారిణి సంగీత లక్ష్మి, మత్స్యశాఖ అధికారి వెంకటయ్య, డిసిఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**(మొదటి పేజీ తరువాయి..)**



పళ్లు విరగడంతోపాటు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయాన్ని బయటకు తెలియకుండా పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది రహస్యంగా దాచి పెడుతున్నట్లు సమాచారం. కాగా విద్యార్థినిభవనంపై నుండి దూకడానికి గల కారణం మాత్రం తెలియాల్సి ఉంది. అయితే గురుకుల కాలేజీలో సరైన సౌకర్యాలు లేవని, భోజనం కూడా సరిగా పెట్టడం లేదని పిల్లలు ఆవేదన వ్య క్తం చేసినట్లు సమాచారం. ఇదేమిటని టీచర్లను ప్రశ్నిస్తే విద్యా ర్థులను వేధింపులకు గురి చేస్తారంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కాలేజీలోకి అక్కడ పరిస్థితులను పరిశీలించడానికి వెళితే వాళ్లను కూడా లోనికి రాకుండా అడ్డుకుంటారని పిల్లలు తెలిపారు.

**అధికారి వివరణ...**

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఆర్‌సివో అరుణకుమారిని ప్రభాతవార్త వివరణ కోరగా విద్యార్థిని వెన్నెల భవనంపై నుండి కళ్లు తిరిగి కింద పడింది. వెంటనే మా సిబ్బంది సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాం. విద్యార్థిని పరిస్థితి విషమించడంతో ఆమె తల్లిదండ్రుల సహాయంతో మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉంది.

**సమగ్ర విచారణ జరిపించాలి....కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున...**

ఎస్ఎల్‌బిసి గురుకుల పాఠశాల భవనంపై దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఎస్సీ విద్యార్థిని సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి. కాలేజి యాజమాన్యం పై చర్యలు తీసుకొని విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన పై చర్యలు

సూర్యాపేట, ఆగస్టు 29(ప్రభాతవార్త):.

జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సందర్భంగా చేపట్టే వివిధ అంశాలపై నియోజక వర్గాల పరిధిలో పనిచేయుచున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా యస్.పి రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్లు సి.హెచ్ ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి ఆర్.డి.ఓ లు, నియోజక వర్గాల తహశీల్దార్ల తో ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తదుపరి పెరిగిన నూతన పోలింగ్ కేంద్రాలకు సంబంధించి క్రిటికల్ , వల్నేరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్షించారు. ఈ నెల 26,27 తేదీలలో జరిగిన నిర్వహించిన స్పెషల్ కాంపెయిన్ పై అందిన ఓటర్ దరఖాస్తుల స్వీకరణ, అభ్యంతరాల పై విచారణ జరిపి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వివి పి ల నమోదు వివరాలపై చర్చించారు. నాలుగు నియోజక వర్గాలలో 18 సంవత్సరాలు నిండిన యువత యొక్క ఓటర్ నమోదు ను పరిశీలించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు తరుచుగా నిర్వహించాలని సూచించారు. ఫోల్డర్లలో వచ్చే ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని అలాగే నూతన బూత్ లెవల్ అధికారుల నియామకం పై చర్చించారు . ఎపిక్ కార్డుల ప్రింటింగ్ సత్వరమే పూర్తి అయ్యేలా చూడాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ లు కోదాడ సూర్యనారాయణ, హుజూర్ నగర్ ఎస్. జగదీశ్వర్ రెడ్డి, సూర్యాపేట వీర బ్రహ్మ చారి, తహశీల్దార్లు మహేందర్ రెడ్డి, సాయిగౌడ్, పి. శ్యామ్ సుందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి. ఎయస్బీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి నాగభూషణం, రవికుమార్, పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

*మునగాల, ఆగస్టు 29 ప్రభాతవార్త*

సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో రావుల పెంట వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పొలా లు నీరు లేక ఎండిపోతున్నాయని, నేల బీటలుబారుతుందన్నారు. సాగర్ ప్రాజెక్టులో 418 అడుగుల నీటి మట్టం ఉన్నప్పుడే నీటిని విడుదల చేసిన ప్రభుత్వం ప్రస్తుతం 520 అడుగుల నీటిమట్టం ఉన్నా ఎందుకు నీరు విడుదల చేయడం లేదో రైతులకు తెలపాలన్నారు. వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని లేని పక్షంలో సాగర్ సీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రేఖ



లింగయ్య, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, వ్యకాస మండల ఉపాధ్య క్షుడు ములకలపల్లి సైదులు, రావులపెంట శ్రీను, ముంత సాయి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

*అనంతగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త*




మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరు సమిష్టి కృషితో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకు కృషి చేయాలన్నారు. గ్రామంలో వార్డు కమిటీలు తమ తమ వార్డుల్లో సర్వే చేసి సెప్టెంబర్ 1వ తేదీన నివేదికలు అంద జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, సమన్వయ కమిటీ సభ్యులు వెంపటి వెంకటేశ్వర రావు, చిలకమూడి విశ్వేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, లింగా రాజేశ్వరరెడ్డి, బాణోతు శరణ్‌నాయక్, హనుమంతు, వెంక టేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, లక్ష్మాల వెంకటప్పయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి పౌండేషన్

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29:*



విద్యార్థులకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని హజారీ గూడెం, నాయుడుపాలెం, చల్మారెడ్డిగూడెం, కొట్టాల, సూరేపల్లి గ్రామాల్లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో, హాలియాలోని నిర్మల పాఠశాలలోని సుమారు 250 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, పాఠశాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తనను సంప్రదిం చాలని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లోని కొంత మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున అర్థిక సహాయాన్ని అందజేసి గ్రామాల్లో పూలమొక్కలు, జ్యూట్ బ్యాగుల ను పంపిణీ చేశారు. కార్య క్రమం లో తిరుమలగిరి మండల వైస్ ఎం ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, చింతకాయల వెంకటేశ్వర్లు, రాంబాబు నాయు డు, శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నరేష్‌నాయక్, ఉప సర్పంచ్ జలీల్‌పాషా, రావులచినబిక్షం, మారయ్య, బుర్రి రాంరెడ్డి, రావుల శ్రీను, కొండేటి నాగయ్య, రావుల అంజనేయులు, వీవీఎస్ ప్రసాద్, భాస్కర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, లింగస్వామి, వాడపల్లి శ్రీను, రమేష్‌చారి, అబ్దుల్ కరీం, సుదర్శన్‌రెడ్డి, అనుముల కోటేష్, శివానందరెడ్డి పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ అనే మన పాండురంగారెడ్డి

*గుర్రంపోడ్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండలం, జునూతల గ్రామంలో మరుపాక పెద్ద ఇద్దయ్య తండ్రి లాలయ్య చనిపోయారని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా మన నియోజక వర్గంలో చనిపోయి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు అన్నదానం చేయడానికి సిద్దంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఈకార్యక్రమంలో కంచర్ల జయేందర్‌రెడ్డి, తానేదార్‌పల్లి సర్పంచ్ శ్రీనివాస రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, గ్రామ రైతు సమితి మెంబర్ మారుపాక సైదయ్య, విద్యాశాఖ ఛైర్మన్ సైదులు, వెంకటయ్య, లింగయ్య, వెంకట్ ముదిరాజ్, కంచర్ల జనారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, గోవర్ధన్, చంద్రయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలంః మువ్వా అరుణ్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29:*

హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అదేశాల మేరకు ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న ప్రతి పేదవారికి మేనిపేస్టోలో పెట్టిన విధంగా 5 నుంచి 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచాలని, ధరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారునికి గృహాలక్ష్మి పథకం వర్తింప చేయాలన్నారు. నిరుద్యోగ బృతి 3,016 ఇచ్చుకుంటూ వెంటనే నోటీపికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ



వడ్డీతో సహా చెల్లించాలని ధరణిలో ఉన్న లోపాలను సరిచేస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనుముల మండల అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు మంద తిరుపతయ్య, కంచెర్ల వెంకన్న, కర్నె రమణారెడ్డి, వేముల రామస్వామి, ముజ్జా రవి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29:*



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా భారత హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠ శాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న మాట్లాడుతూ భారతీయ హాకీకి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిన క్రీడా మణిరత్నం ధ్యాన్‌చంద్ ఒలంపిక్ క్రీడలలో మూడు సార్లు బంగారు పథకాన్ని సాధించి ఎంతో మంది క్రీడాకారులకు స్పూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని ఫిజకల్ ఎడ్యుకేషన్ టీచర్ గార్లపాటి శ్యామలాదేవిని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు మందా సైదులురావుగౌతమ్, వద్యా సునీత, కొరేపాక చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అకుల సైదయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్


*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29:*




హాలియా మున్సిపాలిటీ 12వ వార్డుకి చెందిన బీజేపీ నాయకులు అకుల నరేష్ నాన్న అకుల సైదయ్య మృతి చెందడంతో హాలియా మున్సి పాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి మంగళవారం మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ఎడ్ల సోమయ్య, కొత్త నాగరాజు, నకిరేకంటి సైదులుమాదిగ, రాజు, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో ఎన్టీఆర్ 100 రూపాయల నాణాన్ని సేకరించిన నవరాజ్

*నాగార్జునసాగర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*





నాగార్జునసాగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి నవరాజ్‌కు చిన్నప్పటి నుండి దేశ విదేశాల నాణేలు సేకరించడం హాబీగా ఉంది. అతని వద్ద 190 దేశాలకు చెందిన కరెన్సీతో పాటు బ్రిటీష్ కాలం, అంతకన్నా ముందురాజుల పరిపాలనలో వాడిన ఎన్నో నాణేలు ఉన్నాయి. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా 100 రూపాయల నాణెం విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే, నాణేలు సేకరణతో ఎంతో అనుభవం ఉన్న నవరాజ్ మంగళవారం ఈ నాణేన్ని చేజిక్కించుకున్నారు. భవిష్యత్తు తరాలకు కరెన్సీ విలువ తెలియజేయటం కోసం తన వంతుగా కృషి చేసే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే విద్యార్థుల, నిరుద్యోగుల ఆత్మహత్యలు

*కోదాడ రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త*

విద్యారంగ అభివృద్ధికి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కనబడడం లేదా అని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం నాయకులు ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 610 జీవో చైర్మన్‌గా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉండి తెలంగాణ నిరుద్యోగులకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మంత్రిగా ఉండి విద్యార్థి యువజనుల గురించి పట్టించుకోని వారు నేడు ర్యాలీలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే విద్యార్థి, నిరుద్యోగుల ఆత్మ హత్యలు జరిగాయన్నారు. విద్యారంగ సమస్యలను అన్నింటిని కెసిఆర్ ప్రభు త్వం పరిష్కారం చేసిందన్నారు. గురుకులాల ఏర్పాటు, సన్న బియ్యంతో భోజనం, మన ఊరు - మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసిందన్నారు. టిఎస్ ఐపాస్ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ నిరంతరం పర్యవేక్షిస్తూ నూతన



బడులను నిర్మిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు లేకనే నిరుద్యోగ యాత్రలు చేస్తున్నారని, ఎన్నికల ముందు డ్రామాలు, ఓట్ల కోసం ప్రజలకు గాలాలు వేయడంలో ఉత్తమ్ దంపతులు ఆరితేరారన్నారు. ఈ సమావేశంలో బత్తుల ఉపేందర్, ఇమ్రాన్‌ఖాన్, నాగుల్‌పాషా, నాని వంశీ, ఆసిఫ్, తరుణ్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త*

మున్సి పల్ అవుట్ సోర్సి ంగ్ కార్మికులకు పిఆర్‌సి అమలు చేసి కార్మికుల సమస్యకలను పరిష్కరించాలని మంగళవారం ఎమె ్మల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి నయీం మాట్లాడుతూ పురపాలక సంఘం గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నారని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్బరమైన జీవితం గడుపు తున్నారన్నారు. పిఆర్‌సి అమలుతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్ కార్మికులను పర్మి నెంట్ చేయాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ. 26 వేలు కనీస



వేతనం అమలు చేయాలన్నారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు దొంగరి శ్రీను, అబ్బు, మున్సి పల్ కార్మికులు కొమ్ము నాగేశ్వరరావు, కుడు ముల గోపి, ధనమ్మ, లింగమ్మ, వెంకటేశ్వర్లు, నాగమణి, మంగమ్మ, కమ లమ్మ, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వారబంధి పద్దతిన నీటిని విడుదల చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 29 ప్రభాతవార్త*



వరి నాట్లు ఎండిపోతున్న నేపధ్యంలో వారబంధి పద్దతిన సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం నడిగూడెంలో రైతులు నిరసన తెలిపారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావుల కింద వేసిన నాట్లు ఎండిపోయి బీటలు బారుతున్నందున వెంటనే సాగర్ ఎడమ కాలువ నీరు వారబంధి పద్దతిలో విడుదల చేయాలన్నారు. 520 అడుగుల నీటి మట్టం సాగర్ ప్రాజెక్టులో ఉన్నందున విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతాంగం పరిస్థ ్థితి ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. తీవ్ర ఎండలతో నాట్లు పూర్తిగా ఎండిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బీరవల్లి సుధాకర్‌రెడ్డి, పందిరి శ్రీనివాసరెడ్డి, మోహన్, వెంకన్న, శ్రీను, నర్సయ్య, వీరయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలని ధర్నా

*నడిగూడెం, ఆగస్టు 29 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మండల టిడిపి అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం అర్హు లందరికీ అందేలా చూడాలని రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు నిధులు పెంచాలని కోరారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ధరణిలో లోపా లను సవరించాలన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని, గిరిజనులు, మైనార్టీలకు ఇస్తామని ప్రక టించిన రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు థామస్, జహీర్, వి.లక్ష్మీనారాయణగౌడ్, దేవరంగుల వీరన్న, పిచ్చయ్య, మల్లయ్య, కాసాని వీరబాబు, మామిడి వెంకన్న పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త*

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, శాసనసభ్యుల విధుల తీరును తెలుసుకోవడానికి వచ్చిన సంద ర్బంగా విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, పొలిటీషియన్లుగా దేశం గరి ్వంచే స్థాయికి ఎదగాలన్నారు. కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేను ప్రభుత్వ నిధులు, వాటి ఖర్చు తీరును నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులకు ఖర్చు చేశారో పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో విద్యార్థులను పంపించిన పాఠశాల మేనేజ్‌మెంట్‌ను, తల్లిదండ్రులు, విద్యార్థులను ఈ సందర్బంగా ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు రాఖీ సందర్బంగా ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



కోదాడ వార్త

# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి


*నడిగూడెం, ఆగస్టు 29 ప్రభాతవార్త*



ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. త్రిపురవరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లోని మహిళలకు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 137 రకాల వ్యాధి నిర్ధా రణ పరీక్షలు నిర్వహిస్తు న్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాన్స ర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చున్నారు. 30 సంవత్స రాలు నిండిన వారంతా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలనా ్నరు. మహిళలు నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్స ర్ స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించు కోవాలని సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మాత్రలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, హరినాథ్, సిబ్బంది రత్నమేరి, మహేష్, శైలజ, శ్రీదేవి, కిరణ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల వివరాలు ఆన్‌లైన్ చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 29 ప్రభాతవార్త*



గృహలక్ష్మి ధరఖాస్తుల విచారణ పూర్తి అయినందున అర్హులను గుర్తించి వివరాలను ఆన్‌లైన్ చేయాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 2252 మంది గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకోగా 1400 మందిని అర్హులుగా గుర్తించారు. వారి వివరాలన్నీ నేటి సాయంత్రంలోగా ఆన్‌లైన్ చేయాలని ఆర్డీవో సూచించారు. కోదాడ డివిజన్‌లో మిగిలిపోయిన ధర ఖాస్తుల విచారణ కొనసాగుతుందని రెండు, మూడు రోజుల్లో పూర్తిగా వించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, తహ సీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీవో లి ంగారెడి ్డ, ఆర్ఐ గోపాలకృష్ణపాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

*అనంతగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త*

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మంగళవారం డిమాండ్ చేస్తూ మండల టిడిపి నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా టిడిపి మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం అర్హులందరికీ అందేలా చూడాలని రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు నిధులు పెంచాలని కోరారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ధరణిలో లోపాలను సవరించాలన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని, గిరిజనులు, మైనార్టీలకు ఇస్తామని ప్రకటించిన రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సోమపంగు సహదేవ, గింజుపల్లి జగన్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ నాయకుల ముందస్తు అరెస్టు

*నిడమనూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త*



మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా, ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు మున్నూరు కాపు సంఘం నాయకులను మంగళవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో సంఘం మండల అధ్యక్షుడు మధు, మాజీ మండల అధ్యక్షుడు సంకూరి రాంబాబు నాయుడు, అక్కి శ్రీను, భాస్కరి నారాయణ, బండారు సైదయ్య, కొత్తపల్లి యాదగిరి, తిరుపతిరావు, కొండల్, మోర శంకర్, శ్రీకాంత్, శంకర్, చింటు, నరేష్, ఆవుల నరేందర్, గణపతి, నాగరాజు, మేకల నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకులంలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం

*నాగార్జునసాగర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ మహాత్మాజ్యోతి భాపూలే గురుకులంలో తెలుగు భాషా దినోత్సవాన్ని, క్రీడా దినోత్సవాన్ని గురుకుల ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి ధ్యాన్చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భాషో ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత ఆనాటి కవులు వారి ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ధ్యాన్చంద్ గొప్ప తనాన్ని వివరించారు. విద్యార్థులు కవితలను సభలో చదివి వినిపించారు. తదుపరి వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదు

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ బి.డానియేల్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం నాడు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 12 మందిలో రాచకొండ శ్రీను తండ్రి సర్వయ్యకి పదిరోజులు, ఐతరాజు కృష్ణ తండ్రి ముత్తయ్యకి మూడు రోజుల జైలు, ఓర్సు అంజయ్య తండ్రి యల్లయ్యకి రెండు రోజులు జైలు శిక్ష మరియు జరిమానా మరియు మిగిలిన 10 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 12 మందికిగాను రూ. 14వేలు జరిమానా విధించారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతోపాటు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

## అర్హులకే దళిత బంధును వర్తింపజేయాలి

*చిట్యాల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళిత బంధు పథకంను అర్హులైన దళితులకే వర్తింపజేయాలని మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన మేడి లింగస్వామి ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. దళితులు సామాజికంగా ముందుకు పోవడానికి ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం అందజేసే దళితబంధు పథకాన్ని అమలు చేయడం హర్షణీయ మన్నారు. పిట్టంపల్లి గ్రామంలో పేదరికంతో ఉన్న దళితులు చాలా మంది ఉన్నారు. కానీ దళిత బంధు పథకానికి అర్హులు కానటువంటి కొంత మందిని లబ్దిదారులుగా ఎంపిక చేసినట్లు తెలిసిందని ఆరోపించారు. గ్రామంలో అర్హులై న వారికి కాకుండా ఆర్థిక స్థోమత, భూములు ఉన్న వారికి దళిత బంధు ఇవ్వడం సరికాదన్నారు. ప్రభుత్వం గ్రామంలో కొంత మంది లబ్ది దారులకే అవకాశం కల్పిస్తుండడంతో రాజకీయ పైరవీలతో నిజమైన లబ్ది దారులకు అన్యాయం జరిగే పరిస్థితి ఉందని వాపోయారు. గ్రామ సభ ద్వారా పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని, రాజకీయాలక తీతంగా అర్హులైన లబ్దిదారులకు పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తహశిల్దార్‌కు వినతి పత్రం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*




ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్రం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వెంటనే ఇచ్చిచన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్, భువనగిరి పార్ల మెంటు కార్యదర్శి లింగాల యాదయ్యల ఆధ్వర్యంలో మండల తహశిల్దార్‌కు అందజేశారు.కార్యక్రమంలో నాయకులు చింత లక్ష్మణ్, చిరుమర్తి సైదులు, బోలెడు రామలింగం, పానకాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తాం - కలెక్టర్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*



సీలింగ్ భూ బాధితుల సమస్యలను పరిష్కరించాలంటూ మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూబాధితులు మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మరియు ఆర్‌డిఓలను మర్యాద పూర్వకంగా కలుసుకుని తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. తమ వినతిపై సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని వారు తెలిపినట్లు భూ బాధితులు తెలిపారు.సంబంధిత ఆధారాలతో, కోర్టు లేటరు మరియు అడ్వకేటుతో కార్యాలయానికి రవాలని తెలిపినట్లు భూబాధితులు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

### ...వ్యవసాయ అధికారి మల్లేష్

*చండూరు,29ఆగష్టు,ప్రభాతవార్త:*



సిర్థేపల్లి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి మల్లేష్ పత్తి, వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం పత్తి పంటకు నీటి ఎద్దడి ఉన్నందున 5శాతం యూరియా పిచికారి చేసుకోవాలని , పత్తిలో రసం పీల్చే పురుగులకు ఎసిఫేట్ మందును పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిదంగా ప్రతి రైతు క్రాప్ దర్పన్ యాప్‌ను స్మార్ట్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ,తెగుళ్లు, చీడపీడల గుర్తింపు, నివారణ పురుగుల మందును ఈ యాప్ తెలియజేస్తుందని,రైతులు ఈ యాప్‌ను వినియోగించుకుని పంటల చీడపీడలను నివారించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జు, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షులు సిద్దగోని నగేష్, బొల్లం శ్యామ్‌సుందర్, రైతులు, పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

*చండూరురూరల్,29ఆగష్టు,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం  ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని ,హామీలు అమలు చేయాలని మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎండి షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో వైఫల్యాల పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రజల లింగయ్య, పట్టణ అధ్యక్షుడు గంట అంజయ్య, జిల్లా నాయకులు అబ్బునబోయిన అంజయ్య, తోకల యాదయ్య సుంకరి ముత్తయ్య, సింగిరికొండ అనిల్ ,జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలందించాలి

### - విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త*




ప్రజలకు నాణ్యమైన, మెరుగైన సేవలందించాలని హైద్రాబాద్‌కు దీటుగా నల్లగొండలో కూడా అన్నిరకాల వైద్య సదుపాయాలు అందజేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. సామాన్య, పేద ప్రజలకు అతి తక్కువ ధరలకే వైద్యసేవలు అందించిప్రాణదాతలుగా నిలవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, వైస్ చైర మ్రన్ అబ్బగోని రమేష్‌గౌడ్, హాస్పటల్ చైర్మన్ సత్తార్, అహ్మద్‌కలీం, సయ్యద్ హాసి మ్ర, బషీరుద్దీన్, నిరంజన్ వలి, రావుల శ్రీనివాసరెడ్డి, మోహితుల్లా, వైద్యులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపునరేష్, ఖమ్మంపాటి శంకర్

*దేవరకొండ, ఆగస్టు 29, ప్రభాత వార్త :*


ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. భవిష్యత్తు కార్యాచరణపై జిల్లా మహాసభలో చర్చించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్, కాట్రావత్ దేవేందర్, రాహుల్, రవి, చరణ్, శివకుమార్, శివాని, అంజలి, మనీషా, సానియా, రోజా, యమునా, పావని, గోపీ, మనోహర్, తరుణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం శ్రవణా నక్షత్రం ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం మంగళవారం త్రయోదశి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు శ్రీ స్వామివారి జన్మనక్షత్రం శ్రవాణా నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి మూలవిరాట్‌కి, పంచామృతాలతో, వేదమంత్రోచనాలతో, ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి నూతన వస్త్రాలతో పూలమాలతో అలంకరించి శ్రీ స్వామివారికి సహస్రనామార్చన అష్టోత్తర శతనామార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సందర్భంగా ఆలయ క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆలయ క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం భకుత్లకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు, చింతపండు



శ్రీధర్‌రావు, బల్ల నరహరి, కల్లూరి అరుణమ్మ, బూరేల స్వామి, చేన్న నర్సింగరావు, కటకం శ్రీనివాస్, రాచకొండ వెంకటేశం, చెన్న బాల సిద్ధులు, కటకం సంతోష్, లోక వినయ్, చిప్ప సుదర్శన్, భీమనపల్లి విష్ణు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం నియామకం

గుండాల ప్రభాతవార్త:



టీయుడబ్ల్యూజే 143 యూనియన్ గుండాల మండల నూతన కార్యవర్గాన్ని జాతీయ కార్యవర్గ సభ్యులు కందుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇర్ఫాన్ జిల్లా కమిటీ సభ్యులుగా, ఆవుల సురేందర్ గౌరవ అధ్యక్షుడుగా, గౌరవ సలహాదారులుగా కొత్తకొండ ప్రశాంత్, సిరిపురం దశరథలు, అధ్యక్షులుగా పందుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా గౌలికర్ యుగంధర్, ఉపాధ్యక్షులుగా గోపాల్దాస్ స్వామి, సహాయ కార్యదర్శులుగా పులి నర్సయ్య, పొన్నగాని యాదగిరి, కోశాధికారిగా ఏండి.ఉస్మాన్, కార్యవర్గ సభ్యులుగా జవ్వాజి మహేందర్, పురుగుల మల్లయ్య, పురుగుల మల్లయ్య, ఆవుల సాయి ప్రసాద్, బందెల సోమనర్సయ్య, అన్నెపర్తి బిక్షం తదితరులను ఎన్నుకున్నారు.

## సంతకాలకే పరిమితమైన సర్వసభ్య సమావేశం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తూ ఉంటారు. అలాంటి సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిదులు డుమ్మా కొట్టడంతో తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం నిర్వహించి, ముగించారు. సర్వసభ్య సమావేశం ఆగస్టు 28 సోమవారం జరగవలసిన సర్వసభ్య సమావేశం వాయిదా వేయడంతో మంగళవారం 11 గంటలకు జరగవలసిన సర్వసభ్య సమావేశానికి ఆలస్యం అయినా కూడా కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో వచ్చిన అధికారులు సంతకాలు చేసి వెళ్లిపోయాఆరు. ఇలా అయితే ప్రజల సమస్యలను తీర్చడంలో మండల శాఖ అధికారులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారు.

## పద్మశాలి శంఖారావం సభను విజయవంతం చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ఆడెపు శ్రీశైలం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, జిల్లా కార్యదర్శులు గుర్రం సిద్దిరాములు, బొద్దుల వెంకటేశం, గంజి పాండురంగం, బొందుగుల గ్రామ కుల బాంధవుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3వ తేదీన కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్‌బినగర్ హైదరాబాద్‌లో జరగబోయే పద్మశాలి శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. శంఖారావం బహిరంగ సభకి ప్రతి ఒక్క ఇంటి నుండి ఇద్దరు చొప్పున తప్పకుండా సభకు హాజరు కావాలని కోరారు. మన ఓటు మన వాటా మన హక్కును పద్మశాలీలు ఐక్యంగా మన సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్ట బాలరాజ్, పట్టు బాల నర్సయ్య, పుట్ట వీరయ్య, బొమ్మ లక్ష్మీనారాయణ, పుట్ట నరసింహులు, పుట్ట మల్లేష్, కుందన దత్తాత్రి, గోలి ఆంజనేయులు, దుస్సా నారాయణ, బొమ్మ ఉపేందర్, బొమ్మ శేఖర్, బొమ్మ సిద్దిలింగం, దస్సా చంద్రం, పుట్ట చంద్రమౌళి, బొమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ళ ఫౌండేషన్ సౌజన్యంతో మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన పొలెపల్లి యాదయ్య, గూడెల్లి సత్తమ్మ, కోట లక్ష్మమ్మ, ఒర్సు లక్ష్మయ్యలు ఇటీవల మృతి చెందగా పైళ్ళ ఫౌండేషన్ సౌజన్యంతో ఒక్కొక్కరి కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాలను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మీబాలయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మంజుల వెంకటేశం, సాయిని నాగేష్, జనార్ధన్‌రెడ్డి, కాపర్తి అచ్చయ్య, ఎం.డీ.సప్తగిరి, రమేష్, నరేష్, బండ సందయ్య, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## పారుపల్లి హైస్కూల్‌కు కంప్యూటర్లు బహుకరణ



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాలకు పిఎఫ్ఐ స్వచ్ఛంద సంస్థ వైస్ చైర్మన్ దేవిశెట్టి రవి బహుకరించిన కంప్యూటర్‌ను మంగళవారం సంస్థ తెలంగాణ ఇన్చార్జి, వైస్ చైర్మన్ గర్రెపల్లి అరవింద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కావడానికి సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో బుస్సా రమేష్ మాట్లాడుతూ.. పీపుల్ ఫర్ ఇండియా సంస్థ సేవలను విద్యార్థులు వినియోగించుకొని యువత గొప్ప పౌరులుగా రూపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాంప్రసాద్, ఉపాధ్యాయులు టి.శ్రీహరి, జి.రవళి, ఆర్.శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పిఎఫ్ఐ సంస్థ వారికి విద్యార్థులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 385వ రోజుకు చేరుకున్న రఘునాథపురం దీక్షలు



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 385వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు, మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, చల్లూరి చిన్న పోశయ్య, కొన్నే రంచంద్రం, బందెల యాదగిరి, బల్ల నరహరి, సామల భాస్కర్, బొమ్మ నరేశ్, ఎలగందుల శ్రీనివాస్, చెన్నా నర్సింగరావు, బల్ల బలరాజు, కటకం శ్రీనివాస్, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, తాటి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జేఏసీ అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మల నర్సయ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన చిలకమర్రి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం తుమ్మల నర్సయ్య సేవా సమితి ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆమె కుమారులు కనకాచారి, భాస్కర్‌లకు అందించారు. ఈ కార్యక్రమంలో కేదారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, చంద్రయ్య, ఆవుల స్వామి, సత్యనారాయణ, చంద్రకళ, శ్రీనివాస్‌రెడ్డి, నగేష్, సంతోష్‌కుమార్, వెంకటేశం,పాల్గొన్నారు.

## మాజి సర్పంచ్ కౌసల్యకు ఘన నివాళి

త్రిపురారం,29ఆగష్టు,ప్రభాతవార్త:

మండలంలోని బెజ్జికల్ మాజి సర్పంచ్ ఇండ్ల కౌసల్య ప్రథమవర్ధంతి మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన మహిళా సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం అందించిన నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి పాటుపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబాసియిపేట సర్పంచ్ కలగాని శ్రవణ్‌కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంచంద్రయ్య, యువ నాయకులు ఇండ్ల నాగరాజు, వెంకటయ్య, అంజి ,రమేష్, రాజు ,తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బుగ్గ శ్రీనివాస్ నియామకం

మోటకొండూర్, ప్రభాతవార్త :

మోటకొండూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బుగ్గ శ్రీనివాస్‌ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి గాంధీభవన్‌లో మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు.



ఈసందర్భంగా బుగ్గ శ్రీనివాస్ మాట్లాడుతూ .. నాపై నమ్మకంతో పార్టీ బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటానని పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజేపీలోకి చేరికలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 100 మంది టీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజేపీ పార్టీలోకి మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 100 మంది బీసీ బంధుకు ధరఖాస్తు చేసుకోగా వారిలో ఎమ్మెల్యేకు సంబంధించిన ఇద్దరికి మాత్రమే బీసీ బంధు ఇవ్వడం పట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు ఆ పార్టీకి రాజీనామా చేసి బిజేపీలో చేరతున్నట్లు తెలిపారు. బీసీ బంధు కాదు ఇది బీఆర్ఎస్ బంధు అని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. బిజేపీలో చేరిన వారిలో ఇరగదీట్ల కరుణాకర్, వల్లపు ప్రభాకర్, అలకుంట్ల రవి, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డొంకన రాజుగౌడ్, బిజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బానోతు నరేందర్‌నాయక్, పాండు, గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్‌యాదవ్, బూత్ అధ్యక్షులు తాటికొండ నరసింహులు, బిజేవైఎం నాయకులు కానుగంటి భాస్కర్, కోట విజయ్, సోముల కరుణాకర్, శ్రవణ్‌కుమార్, కనకరాజు, కృష్ణ, ప్రవీణ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## అత్యధిక సీట్లను సాధించి ప్రజల సేవకు ముందుంటాం

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని మాండ్ర గ్రామంలో రూ.210 కోట్ల రూపాయలతో నిర్మించనున్న సబ్ మార్కెట్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు అదే విధంగా రూ.82.50 లక్షలతో నిర్మించనున్న నార్కట్‌పల్లి - మాండ్ర రోడ్డు, చౌటబాయి బిటి రోడ్డు మరమ్మత్తు పనులకు ఆయన నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.దేశంలో మర్కెడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఇంటిమనిషిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నను తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరోసారి అధికారం తప్పక కట్టబెడతారని, పని చేసే వారికే పట్టం కడతారని ఆయన అన్నారు.మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అంతకు ముందు సుమారు 3 వేల బైక్‌లతో ర్యాలీగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అండతో నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తున్నాని మున్ముందు మరిన్ని పనులను చేసి చూపిస్తామని అన్నారు. దాదాపు అన్ని గ్రామాలలో ఎక్కడా కూడా మట్టి రోడ్లనేవి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు వేయించిందని వారు అన్నారు. కార్య క్రమంలో గ్రంధా లయ అభివృద్ధి సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆది మల్లయ్య, వైస్ చైర్మన్ కొండూరు శంకర్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ బోడ యల్లమ్మ శ్రీను, వార్డు సభ్యులు,మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రదినిధులు, ఎంపిటిసిలు, రైతు సంఘాల బాధ్యులు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని గ్రామాల నుండి వివిధ ప్రాంతాల్లో చదువుకునేందుకు విద్యార్థులు నిత్యం వెళ్తున్నారని, పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో సకాలంలో తరగతులకు వెళ్లే ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. దీంతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆటోలు తప్ప వేరే దిక్కు లేదన్నారు. అవి కూడా సమయానికి రాక గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని, వచ్చినా పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించు కుంటున్నారని అయినా తప్పనిసరిగా అందులోనే ప్రయాణం చేయాల్సి వస్తుం దన్నారు. అవగాహన లేని డ్రైవర్లు సైతం వాహనాలు నడుపు తుండడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభించి నెలలు గడుస్తున్నా ఆర్టీసి బస్సులను పునరుద్దరించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే అన్ని రేట్లకు ఆర్టీసి బస్సులను నడపాలని ఆమె కోరారు. చిట్యాల - మునుగోడు వయా ఉరుమడ్ల గ్రామంలో బస్సు నడిపితే రెండు మండలాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, మండల అడ్వయిజర్ జిట్ట నర్సింగరాజు, నాయకులు అన్నమళ్ల సైదులు, భీమపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలు మృతికి నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ తండ్రి, బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి సందీప్ తాత గుడిపాటి ముత్యాలు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిపిసిసి నాయకులు దైద రవీందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్‌లు మంగళవారం ఆ పార్టీల నాయకులతో కలిసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, గార్లపాటి రవీందర్, నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, దుబ్బ కుమారస్వామి, యాదగిరిచారి, యాదగిరి, శ్రీనాథ్, సతీష్, మధుసూదన్, బిజెపి నాయకులు పులుసు శ్రీనివాస్, రాజు, వెంకన్న, నరసింహ, స్వామి, శ్రీధర్, లింగస్వామి, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ప్రతిపత్తిని పెంచడానికి కృషి

నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త

గ్రామాలలో పాలనా దక్షతను పెంచడంతో పాటు స్వయం ప్రతిపత్తి, ప్రజలకు మెరుగైన సేవలం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అన్ని గ్రామాలలో సొంత గ్రామ పంచాయితీ భవనాలను ఏర్పాటు చేయిస్తున్నామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు.మంగళవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.అన్ని గ్రామాలలో సొంత భవనాల నిర్మాణంతో పాటు వారి అభివృద్ధికి నిధులు కూడా కేటాయిస్తున్నామని వారు అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ వార్త

## తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం

కేతేపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కేతేపల్లి తహశీల్దార్‌కి రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీ కూడా అమలుచేయనందుకు నిరసనగా మెమొరాండం సమర్పించటం జరిగింది. ఈకార్య క్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలు, దలిత బందుగాని, బిసి బందుగాని, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాలభూమి, కెజిటుపిజి విద్యగాని, మహిళాసంఘాలకు పావలా వడ్డీ గాని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లుగాని, ఇంటిస్థలముంటే అయిదు లక్షలని, ఇప్పుడు మూడు లక్షలు అని, ఇలాచెప్పుకుంటూ పోతే చేంతాడంత ఉంటుంది. కావున ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రజలను ఓట్లడగాలని వారన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజ్, రాష్ట్రయస్సీ సెల్ ప్రధానకార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే బడుగు బలహీనవర్గాలకు అండ: ఎమ్మెల్యే

చిట్యాల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీతోనే బడుగు బలహీనవర్గాల ప్రజలకు అండగా ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం లోని వెంబాయి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన ఓర్సు దశరథ, రాములు, శేఖర్, రాజు, లింగయ్య, సత్యనారాయణ, రాము లు, శేఖర్, నరసింహ, లక్ష్మణ్, శ్రీను, శరత్, వెంకన్న, కృష్ణ, రాములు, ఈశ్వర్, గణేష్, స్వామిలతో పాటు పలువురు బిఆర్ఎస్ మ ఒడల ప్రధాన కార్యదర్శి కర్నాటి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నక్క జానయ్యల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో మంగళ వారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, మండల నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గునగంటి యాదయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పంగరెక్క ప్రసాద్, పంగరెక్క కృష్ణయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన చింత గాండయ్య అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ యువజన నాయకుడు బింగి మహేశ్ యాదవ్ ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ బింగి కొండయ్య, మాజి సర్పంచ్ కుశల్ రెడ్డి, చింత శరత్, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# 11వ విడత రైతుబంధు సంపూర్ణం

## - 2.38 లక్షల మంది అన్నదాతలకు అందిన పెట్టుబడి సాయం

**గుండాల ప్రభాతవార్త:** 11వ విడత రైతుబంధు సాయం పంపిణీ పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ వానకాలం సీజన్‌లో రికార్డు స్థాయిలో 68.99 లక్షల మంంది రైతులకు రూ.7,624.74కోట్లపెట్టుబడి సాయం జమచేసింది. ఈ ఒక్క సీజన్‌లోనే 1.52 కోట్ల ఎకరాలకుపైగా భూమికి రైతుబంధు వర్తింపజేసింది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 11వ విడత రైతుబంధు నిధులు 2,68,460 మంది రైతులకు సుమారుగా రూ.304 కోట్ల నిధులు కావల్సినవి ఉన్నాయని, ఇట్టి వివరాలను జిల్లా వ్యవసాయ అధికారులు ట్రెజరీకి నివేదికలను పంపించారు. ఇందులో 2,38,460 మంది రైతులకుగాను రూ.270.95 కోట్లు 11వ విడత రైతుబంధు సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేయడం పూర్తయింది. ఇందులో అడ్డగూడూరు మండలంలో 9వేల 532 మంది రైతులకు గాను రూ.11,51,21,352, ఆలేరు మండలంలో 11,840 మంది రైతులకు గాను 13,25,43,587, గుండాల మండలలో 13,491 మంది రైతుల గాను 15,17,94,074, మోత్కూరు మండలంంలో 9,813 మంది రైతులకుగాను 12,80,17,203, పోచంపల్లి మండలంలో 13,665 మంది రైతులకు రూ.15,24,61,237, భువనగిరి మండలంలో 18607 మంది రైతులకు గాను రూ.20,87,72,224లు బీబీనగర్ మండలంలో 11364ల మంది రైతులకు గాను రూ.11,53,23,18లు, భువన గిరి మండలంలో 18,67 మంది రైతులకు గాను రూ.20,87,72,224లు, బీబీనగర్ మండలంలో 113364 మంది రైతులకు గాను రూ.11,53,23,018లు, చౌటుప్పల్ మండలంలో 1656మంది రైతులకు గాను రూ.18,27,27687, నారాయణపురం మండలంలో 16,469 మంది రైతులకు గాను రూ.17,66,44,778లు, రామన్నపేట మండలంలో 15779 మంది రైతులకు గాను రూ.19,03,13,855లు, వలిగొండ మండలంలో 23,199 మంది రైతులకు గాను రూ.28,49,40,885, బొమ్మలరామారం మండలంలో 13,348 మంది రైతులకు గాను 13,08,26,170, మోటకొండూరు మండలంలో 10,613 మంది రైతులకు గాను రూ.13,87,85,839లు, రాజాపేట మండలంలో 14,515 మంది రైతులకు గాను రూ. 17,23 ,38,988లు, తుర్కపల్లి మండలంలో 15538ల మంది రైతులకు గాను రూ.14,02,87,181లు, యాదగిరిగుట్ట మండలంలో 11,394 మంది రైతులకు గాను రూ.12 ,38,48,379లు,




చొప్పున రైతు బంధు నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సీజన్‌లో రికార్డ్ స్థాయిలో 68.99 లక్షల మంది రైతులకు రూ.7,624.74?కోట్లు పెట్టుబడి సాయం జమ చేసింది. ఈ ఒక్క సీజన్‌లోనే 1.52 ఎకరాలకు పైగా భూమికి రైతుకు బంధు వర్తింపజేసింది. ఈ సారి పోడు రైతులకు కూడా పెట్టుబడి సాయం అందడం విశేషం. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసిఆర్ పెట్టుబడి సాయం అందించారు. ఇప్పటి వరకు మొత్తం 11 విడతలుగా ప్రభుత్వం రైతులకు రైతు బంధు పంపిణీ చేసింది. గత 10 విడతలతో పోల్చితే ఈ సీజన్‌లో రైతుల కంప్య భూమి విస్తీర్ణం పెరిగింది. ఇప్పటి వరకు ఒక సీజన్‌లో ఇదే అత్యధికం. గత యాసంగిలో సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 65 లక్షల మంది రైతులకు సంబందించిన 1.46 కోట్ల ఎకరాలకు రూ.7,311,08 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఈ సారి పోడు రైతులకు కూడా తొలిసారిగా రైతు బంధు అందజేసింది. గత జూన్ 24న పోడు పట్టాల పంపిణీ చేపట్టిన ప్రభుత్వం 1,50,224 మంది పోడు రైతులకు 4 లక్షల ఎకరాలకు పట్టాలిచ్చింది. వీరందరికి రైతు బంధు అందింది. రైతు కోసం మొదాటి రెండేండ్లు ఏటా రూ.10వేల కోట్ల వరకు ఖర్చు చేయగా .. ప్రస్తుతం ఆ మొత్తం రూ.15వేల కోట్లుకు పెరిగింది. 2020 -2021 నుండి ఏటా ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.15వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయిస్తూ రైతులకు సకాలంలో రైతు బంధు అందేలా చర్యలు తీసుకుంటుంది.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో ప్రచారం చేయాలి

### - బిజేపీ సంఘటన మంత్రి మధుకర్



**భువనగిరి, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో సంస్థగతంగా ప్రచారం చేయాలని ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ అన్నారు. బిజేపీ జిల్లా అధ్యక్షులు పీ.వీ.శ్యాంసుందర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో ఖమ్మం భువనగిరి నల్లగొండ ఉమ్మడి జిల్లాలో పార్లమెంట్ స్థాయిలో సంస్థగతంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పూర్తి స్థాయిలో మెజార్టీ ఓట్లతో పార్టీ గెలవాలని, అందుకు కార్యకర్తలు శక్తి వహించిన లేకుండా కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు బూత్ స్థాయిలో సంస్థగతంగా ఎలా తీసుకుని వెళ్ళాలో కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ నందకుమార్ యాదవ్, రాష్ట్ర, జిల్లా నాయకులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, నల్ల నర్సి ంగ్‌రావు, రాఘవుల నరేందర్, వీరారెడ్డి, సీఎం రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాచకొండ కృష్ణ, భువనగిరి పట్టణ, అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్, పార్లమెంట్ కన్వీనర్ బండారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్, గుప్త కౌన్సిలర్‌లు మాయ దశరథ, రత్నపురం బలరాం, కవిత నరసింహాచారి, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌ఛాంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి






**భువనగిరి, ప్రభాతవార్త :** సుప్రసిద్ధ భారతీయ హాకీ ఆటగాడు, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ ఛాంద్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా యువజన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో విద్య "చెలో మైదాన్" జాతీయ క్రీడా దినోత్సవం జరిగింది. డీసీపీ రాజేష్‌చంద్ర, జిల్లా అడిషనల్ కలెక్టర్ జీ.వీరారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మండల పరిషత్ అధ్యక్షులు నరాల నిర్మల జ్యోతి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జ్యోతి ప్రజ్వాలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారధి కళాకరులు పాటలతో క్రీడల యొక్క ఉపయోగాన్ని పాటల రూపంలో వ్యక్తపరిచారు. జిల్లా తైక్వండో అసోసియేషన్, జూడో క్రీడాకారులచే తైక్వండో మరియు జూడో క్రీడా ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా రమేష్ రాజ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, భరత్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్యాన్ని ప్రదర్శించారు. ఉత్తమ క్రీడాకారులకు కోచ్‌లకు క్రీడల్లో రాణించిన క్రీడాకారులను సన్మానించారు. జిల్లా తైక్వండో అసోసియేషన్, జూడో క్రీడాకారులకు డిఫెన్స్ క్రీడాకారులకు పోటీలు గెలుపొందిన వారిని మేడల్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అమరేందర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనంజనేయులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఏనాబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రజిని, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పాపిరెడ్డి, డా.స్టాలిన్‌బాబు, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరి నాతి కృష్ణమూర్తి, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కోనేటి గోపాల్, కబడ్డీ అసోసియేషన్ పులా నాగయ్య, తైక్వండో అసోసియేషన్ సెక్రటరి గుర్రం కృష్ణశాంతి, ట్రాక్ అసోసియేషన్ సెక్రటరి పాండు రంగం, షూటింగ్ బాల్ సెక్రటరి యాదయ్య, సీనియర్ క్రీడాకారులు అంబోజు అనిల్‌శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు కారుణ్, వ్యాయమ ఉపాధ్యాయులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు, సాంస్కృతిక సారధి బృందం, సభ్యులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి




**సూర్యాపేట రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ర్యాలీ నిర వ్రహించి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని, ఉదయాన్నే హడావిడిగా కళాశాలకు విచ్చేస్తున్నందున మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న సా ్కలర్‌షిప్, ఫీజురీఎంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెల ంగాణ రాష్ట్ర ంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్‌లో సీటు ఇవ్వాలని, హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణ ంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం సమయానుకూలంగా ఆర్టీసి బస్సులను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, శ్రీకాంత్, బాలు, సలోమి, ఉమ, కావ్య, అశ్విత, శ్రావణి, హాసిని, షాహీన, హర్షత్, సిద్ధు, విఘ్నేష్, నవ్య, హేమంత్, పరశురాం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంకట్రావ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయని వాటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో డిఎస్సీ నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 5089 పోస్టులకు డిఎస్సీ వేస్తామని ప్రకటించడ ం సరికాదన్నారు. పదోన ్నతుల ద్వారా ఖాళీ అయ్యే పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు. వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. లేని పక్షంలో నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు జె. నర్సింహారావు, షేక్ జహంగీర్, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు దరఖాస్తులపై విచారణ జరపండి

### - తహసీల్దార్‌కు యువకుల వినతి

**త్రిపురారం,29ఆగస్టు,ప్రభాతవార్త:** తప్పుడు ఆధారాలతో ఈడబ్ల్యూఎస్‌తో పత్రం ఉండేటందుకు వచ్చిన ధరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపించాలంటూ మంగళవారం అవిరెండ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలోని యువకులు తహసీల్దార్ గాజుల ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే కొందరు ఉద్యోగుల సహకారంతో రేషన్ కార్డులు మార్ఫింగ్ చేసి కొందరు బడా వ్యాపారస్తుల పిల్లల అవసరాలకోసం ఇలాంటి తప్పుడు ధృవపత్రాలు పొందేందుకు జరుగుతున్న చర్యలను నియంత్రించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.



# ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి



*నల్లగొండ అర్బన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ ఎఎన్ఎంల విషయంలో మొండి వైఖరిని విడనాడాలని, సమస్యను పరిష్కరించి సెకండ్ ఎఎన్ఎంలకు తగిన న్యాయం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సెకండ్ ఎఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 14వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ ఎఎన్ఎంలు గత 16 నుండి 20 సంవత్సరాలుగా నిర్విరామంగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం పనిచేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా ప్రభుత్వం పాటించడం లేదన్నారు. రెగ్యులర్, మొదటి ఎఎన్ఎం, సెకండ్ ఎఎన్ఎంలు ఒకే రకమైన పని చేసినప్పుడు వేతనాల్లో తేడాలు ఎందుకని విమర్శించారు. గత 16 స ంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం అన్యాయమన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన సెకండ్ ఎఎన్ఎంల పట్ల మొండి వైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. వెంటనే నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి డి. వెంకన్న, డివిజన్ కార్యదర్శి లెనిన్, రెండవ ఎఎన్ఎంల యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, పద్మ, నాగమణి, హరిత, గీతరాణి, సరిత, అన్నపూర్ణ, శోభ, అండాలు, సౌజన్య, పద్మ, సలోని, అందమ్మ, భవాని, విద్య, ఇప్పత్, ఫ్లెస్సీ, నాగశ్రీ, సంతోష. భాగ్య, శైలజ, కవిత, అ ందాలు, సరళ, సువర్ణ, సత్యమ్మ, పార్వతి, సుమతి, పద్మావతి, శోభ, రుక్సానా, సుప్రియ, సాలమ్మ, గీత, నీలవేణి, అవిల, శారద, విజయలక్ష్మి, జ్యోతి, లలిత, శ్రీలత, నూర్జహాన్, ధనలక్ష్మి, అరుణ, ప్రేమలత, సుమలత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి



*నల్లగొండ అర్బన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త)*

ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1000 కోట్లతో వైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి వైశ్యుల అభివృద్ధి కోసం పాటుపడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణ ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ వాసవి భవన్, గాంధీ పార్కు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్య క్షుడు యామా మురళి మాట్లాడుతూ వైశ్య కార్పోరేషన్‌ను స్థాపించి ఈడబ్ల్యు ఎస్‌లో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. పేద వైశ్య విద్యార్థుల విదేశీ విద్య కోసం విదేశాల విద్యా సహాయ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో వాటా కల్పించాలని వైశ్యబంధును ప్రారంభించాలని కోరారు. వైశ్యుల ఆత్మగౌరవ ం, హక్కుల సాధనకు అక్టోబర్ 1వ తేదీన హైద్రాబాద్‌లో వైశ్య గర్జన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు గార్లపాటి జితేందర్, ఎల్‌వి కుమార్, పసుమర్తి మల్లికార్జున్, కోటగిరి దైవాదీనం, భూపతి రాజు, నల్లగొండ అశోక్, వనమా మనోహర్, ఓం ప్రసాద్, తేలుకుంట్ల శ్రీకాంత్, వనమా రమేష్, కాసం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి






**: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

రానున్న ఎన్నికలలో ఓటర్ గుర్తింపు కార్డు ఉంటేనే ఓటు హక్కు కలిగి ఉంటారని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో యువ క్రీడాకారులకు స్వీప్ కార్యక్రమం కింద ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఓటర్‌గా నమోదు కాని వారు నమోదుకు ఆన్‌లైన్ ద్వారా కాని అన్ని పోలింగ్ బూత్‌లో బిఎల్‌ఓల ద్వారా ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్‌గా నమోదు అయినవారికి ఫోటో ఓటర్ గుర్తింపు ఎపిక్‌కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. యువ క్రీడాకారులు తమ తల్లి దండ్రులకు బంధువులకు తమ అన్న దమ్ములు అక్కా చెల్లెలు అందరికీ ఓటు ప్రాధాన్యతను వివరించి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కలిగించాలని అన్నారు. దేశస్థాయిలో ప్రఖ్యాత క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్‌ను ఎన్నికల సంఘం ఓటర్ చైతన్య కార్యక్రమం పైఐకాన్‌గా వ్యవహరిస్తారని జిల్లాలో జాతీయ కబడ్డీ క్రీడాకారిణి షేక్‌నౌషిన్ ఐకాన్‌గా అవగాహన కలిగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్‌డిఓ రవి, డిఈఓ భిక్షపతి,రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త)*




అఖిల భారత విద్యార్థి సమాఖ్య జాతీయ మహాసభలు సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 1 వరకు బీహార్ రాష్ట్రం బెగుసరాయి జరుగుతున్న ందున అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం మహాసభల కరపత్రాలను స్థానికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యలో కాషాయీకరణ, ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠ్యాంశాల్లో మూఢనమ్మకాలను చేర్చాలని చూస్తున్నారని ఆరోపించారు. విద్ యకు కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్య ప్రక్షాళన కోసం సమస్యల వలయంలో ఉన్నటువంటి విద్యారంగాన్ని కాపాడేందుకు నిర్వహిస్తున్న జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్, కిరణ్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు పరచని కెసిఆర్ ప్రభుత్వం : వస్కుల కృష్ణయ్య

*దేవరకొండ, ఆగస్టు 29, (ప్రభాతవార్త):*



వివిధ సందర్భాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మభ్యపెట్టి మోసం చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వస్కుల కృష్ణయ్య పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలమేరకు మంగళవారం పట్టణంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఆర్డీవోకార్యాలయంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీను, యాచారం రవీందర్ గౌడ్, మల్లయ్య, కొమ్ము యాదయ్య, యాదగిరివారి, జాంగిర్, నరసింహ, సంతోష్, వెంకటేష్, వస్తువుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

క్రీడారంగంలో మనదేశ ప్రతిష్టతను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళిన ప్రఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ నేటి క్రీడాకారులకు స్ఫూర్తి ప్రధాత అని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మంగళవారం ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో ఛలో మైదాన్ పేరిట జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ధ్యాన్ చంద్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే రాష్ట్ర జాతీయపోటీలతో ఒలంపిక్స్ లాంటి అత్యున్నత పోటీలలో భారతదేశ క్రీడాకారులు రాణించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిం దన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు క్రీడా మైదానాలను వినియోగించుకొని ఆయా క్రీడల్లో ప్రతిభ పెంచుకోవాలన్నారు. ఈసందర్భంగా చెస్, హాకీ, షటిల్, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించారు. అనంతరం యువ క్రీడా కారులను కలెక్టర్ సన్మానించారు. ఈకార్యక్రమంలో జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఆర్‌డిఓ రవి, డిఈఓ భిక్షపతి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, తహశీల్దార్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన బారాస

**చింతపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

బారాస ప్రభుత్వం చేసిన వాగ్దానాలను, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గంగలో కలిపిందని టీడీపీ మండల అద్యక్షులు యాచారం రవిందర్‌గౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ బారాస ప్రభుత్వం చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కి గంగలో కలిపిందని, పేదలకు మూడు ఎకరాల భూమి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాది నిరుద్యోగ భృతి బలహీన వర్గాలకు పక్కా గృహాలు ఇవ్వలేదన్నారు. మహిళలకు మహిళా అభివృద్ధి సాధికారత శూన్యం గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా ఉండి ప్రయాణం సంకట స్థితిలో పడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం శ్రేణులు బుద్ధి చెబుతారని మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు యాచారం రవిందర్‌గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం మండల అదికారి ప్రతినిధి, మాజీ సర్పంచ్ కొమ్ముయాదయ్య, జాంభవ, సిద్దగోని నర్సింహా, పెద్దయ్య, సత్తయ్య, లస్కర్, జాంగీర్, నసర్లపల్లి వెంకటయ్య, కుకుడాల శ్రీను, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబిచే విచారణ జరిపించి..విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 29 ప్రభాతవార్త**

విద్యుత్‌శాఖలో క్రిందిస్థాయి నుండి అధికారుల వరకు అవినీతికి పాల్పడుతున్నారని, తనకు పధోన్నతి కల్పించడం లేదని విద్యుత్‌శాఖ లైన్‌మెన్ గుంటూరు శ్రీనివాస్ అరోపించారు. మంగళవారం స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్‌లో పని చేసిన డివిజనల్ ఇంజనీర్లు శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, ఎడిఇ సూర్యానాయక్, ప్రస్తుత డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లను వెంటనే సస్పెండ్ చేసి ఎసిబిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే వేల కోట్ల రూపాయల అవినీతి బయటకు వస్తుందన్నారు. మిర్యాలగూడలో 24గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేసి అవినీతికి పాల్పడినా సిఎం పట్టించుకోరని డిఇ అన్నారని అరోపించారు. గతంలో ఎసిబికి పట్టుబడిన మురళిధర్‌రెడ్డిపై ఉన్న కేసు ఉపసంహరించుకుంటే



బినామి కాంట్రాక్ట్ ఇస్తామని అశ చూపారని తెలిపారు. ఒక్కడిని నిజాయితీగా పనిచేసిన సంస్థ బాగు పడదని ఎస్ఇ చంద్రమోహన్ అన్నారని పేర్కొన్నారు.

## హామీలను విస్మరించిన బిఅర్ఎస్ ప్రభుత్వం..టిడిపి అధ్వర్యంలో ధర్నా

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 29 ప్రభాతవార్త**



బిఅర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్ధానాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ టిడిపి రాష్ట్రకమిటి పిలుపు మేరకు మంగళవారం టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటి సభ్యులు, మిర్యాలగూడ టిడిపి ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో అర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హామీలు ఎన్నికల ఓట్ల కోసం కెసిఅర్ అడుతున్న డ్రామాలు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరోద్దీన్‌బాబా, గోపాలకృష్ణ, చిలకల వెంకన్నయాదవ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, శంకర్‌రావు, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, రూపావత్ రమేష్‌నాయక్, లింగానాయక్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన భోజనం అందించాలి: అర్డీఓ చెన్నయ్య

**సుబ్బారెడ్డిగూడెం(మిర్యాలగూడరూరల్), ఆగస్టు 29 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మెరుగైన మద్యాహ్న భోజనం అందజేయాలని మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య అదేశించారు. పోలింగ్‌స్టేషన్ పరిశీలినలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన అర్డీఓ మద్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయిని వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట అశా వర్కర్ల నిరసన

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 29 ప్రభాతవార్త**



తెలంగాణ అశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం అధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎమెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పిఎ రాంబాబుకు సంఘం నాయకులు రొడ్డి శ్రీని వాస్‌యాదవ్, తిరుపతి రాంమూర్తి, పాండు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, అశావర్కర్ యూనియన్ నాయకురాలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అశాలకు చెల్లిస్తున్న పారితోషికాలను రూ.18వేలకు పెంచాలని, అర్హులైన వారికి ఎఎన్ఎం పోస్టులు ఇవ్వాలని, వెయిటేజ్ మార్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అశలకు ప్రసూతి సెలవులపైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని, పెండింగ్ యూనిఫామ్స్ ఇవ్వాలని, 32 రకాల రిజిస్టర్స్‌ను వెంటనే ప్రింట్‌చేసి ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వినతిపత్రిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశావర్కర్లు తాహరా, స్వర్ణ, జ్యోతి, రాజేశ్వరి, నాగమణి, రాధిక, దేవకమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల వితరణ

**త్రిపురారం,29ఆగష్టు,ప్రభాతవార్త:**



తమకు విద్యాబుద్దులు నేర్పి సమాజంలో గుర్తింపు తీసుకువచ్చిన దేవాలయంలాంటి పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయంగా పూర్వ విద్యార్థులు 12వేల రూపాయల విలువగల కుర్చీలను బహుకరించారు. మండలంలోని నీలాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థులు మంగళవారం పాఠశాల ప్రధానోపాద్యాయుడు గగులోతు గోపినాయక్‌కు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవిద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలుముందుకు రావాలన్నారు. అదేవిదంగా ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదిస్తే తగిన ప్రోత్సాహకం అందిస్తామన్నారు.,




## మహాధర్నా విజయవంతం చేయండి

**ఆత్మకూర్ఎస్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

సెప్టెంబర్ 1న విద్రోహదినం పురస్కరించుకొని హైదరాబాద్‌లో జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ జిల్లా నాయకులు పేరం ముత్తయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పీఆర్‌సీ కమిటీ నియమించి, 2023 జూలై నుండి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్కావెంబర్లను నియమించి, విద్యా రంగంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని సెప్టెంబర్ 1 హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుల్ల వెంకటయ్య, యోగానందం, కరుణాకర్‌రెడ్డి, రమేస్, జిల్లా జానయ్య, గంపల అంతయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మార్పుతోనే ఆలేరు అభివృద్ధి: బీర్ల

**ఆలేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



మార్పుతోనే ఆలేరు అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం స్తానిక మున్సిపల్ పరిధిలో 3వ వార్డు న్యూ శాంతి నగర్ కాలనీలో బీర్లా ఫౌండేషన్ ఆద్వర్యంలో మంచినీటి క్యన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ల తెలంగాణలో ప్రజలంతా మోసపోయారని, ఆలేరు నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అద్యక్షులు ఎంఎ ఏజాజ్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, జిల్లా మహిళా అద్యక్షులు నీలం పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, నీలం వెంకటస్వామి, వల్లపు ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి బైరంగా క్షమాపణ చెప్పాలి: వెన్నం శేఖర్

**చింతపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంత్రివర్యులు రోడ్ షోలో మేరు కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని చింతపల్లి మండల మేరు సంఘం అద్యక్షులు వెన్నం శేఖర్ మంగళవారం విలేకరుల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రోడ్ షోలో మేరు కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని, ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే మేరు కులస్తులకు భైరంగా క్షమాపణ చెప్పాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేణికుంట్ల వెంకటయ్య, పానుగంటి రాము, తాళ్లపల్లి చంద్రశేకర్, రాపర్తి సతీస్, కొక్కు శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను రశీదులు అందజేత

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి తన సొంత నిధులతో 2023, 2024వ సంవత్సరం మార్చి వరకు ఇంటి పన్ను రశీదులను ఉచితంగా మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పండ్లు, కూరగాయలకు విలువ జోడింపుపై గ్రామస్తులకు శిక్షణ

పెన్‌పహాడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండలంలోని దూపహాడ్ గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు పండ్లు, కూరగాయల విలువ జోడింపుపై గ్రామస్తులకు శిక్షణ కల్పించారు. దీనిలో భాగంగా ఎలాంటి రసాయనాలు లేకుండా ఇంట్లోనే చేసుకునే పలు రకాల జామ్స్, కెచప్, స్కా ్వష్, టుటీ ఫ్రూటీలను గ్రామస్తులకు చేసి చూపించారు. అంతే కాకుండా గ్రామస్తులతో కూడా చేపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు దీపికరెడ్డి, శివాని, పుష్ప, భాగ్యశ్రీ, శార్వాణి, శ్వేత, మనోగ్న, దివ్య, వైష్ణవి, గ్రామ ప్రజలు ఆరి శ్రీనివాస్, మల్లేపల్లి వీరభద్రయ్య, రాజు, కవిత, దొంగరి పద్మ, శిరోమణి,



కేత లింగమ్మ,దొంగరి సుజాత, గుండు పద్మ, రేణుక, లక్ష్మి, గోకని పార్వతమ్మ, బిట్టు జానకమ్మ, దొంగరి మంజుల, రేణుక, సైదాభీ, ఆర్తి సూర్యనారాయణ, రమేని సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దశల వారీ పోరాటాలు

పెన్‌పహాడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త

2014లో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనను మరిచి కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే పని చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్‌లు అధికారంలోకి వచ్చిన తరువాత రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనం బయటకు తీసి ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షలు వేసా ్తమని ధరలు చేస్తామని చెప్పి దేశాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టాయని వాపోయారు. దేశంలో, రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలకు వ్యతిరేకంగా సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 10వ తేదీ వరకు అన్ని పట్టణాలు, మండల, జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హడావిడి లేపిందని, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. సెకండ్ ఎఎన్ఎంలను రెగు ్యలర్ చేయాలని,



104 ఉద్యోగులు, మిషన్ భగీరథ కార్మికులు, మున్సిపల్, ఆశా, అంగన్‌వాడీ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ప్రజా పోరాటంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగి నర్సయ్య, వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి రణపంగి కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మడ్డి అంజిబాబు, చంద్రయ్య, గోపాల్‌రెడ్డి, గోపిరెడ్డి, కొండమీది రాములు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# కలశ స్థాపనతో ప్రారంభమైన సంతోషిమాత జన్మదిన వేడుకలు

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయంలో మంగళవారం కలశస్థాపనతో అమ్మవారి జన్మదిన వేడుకలు త్రయాహ్నిక దీక్షగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు మూల విరాట్ శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక మండపంపై కలశస్థాపన, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, కంకణదారణ నిర్వహించారు. దేవాలయంలో వేంచేసియున్న శ్రీ సత్య సాంబశివుడు క్షేత్రపాలక ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం, అలంకరణలు నిర్వహించారు. రుద్రహోమం, లలిత హోమం నిర్వహించారు. మంగళ నీరాజనం, మంత్ర పుష్పం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ మాట్లాడుతూ అమ్మవారి జన్మదిన వేడుకలు ఈ నెల 31న నిర్వహిస్తున్నందున అదే రోజు రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవాలని



భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామ్మూర్తి, ఉత్సవ నిర్వాహకులు యామా పురుషోత్తం, కొత్త మల్లిఖార్జున్, దేవరశెట్టి సోమయ్య, బెలిదె అశోక్, కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మావతి, కర్నాటి సూర్యకళ, దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణశర్మ, ధరూరి కృష్ణమాచార్యులు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, జగదీశ్వరి, బెలిదె అశోకలక్ష్మి, కంచర్ల లీల, మహంకాళి కవిత పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన కారు, ఒకరు మృతి

నాగారం 29 ప్రభాతవార్త

పల్సర్ బైక్‌ను కారు ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజీ సమీపంలో సిఎస్ఐ చర్చి ఎదురుగా సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన నడిపల్లి హరీష్(22), ఉప్పుల శివ(21) టిఎస్ 29 ఎం 0657 నెంబర్ గల పల్సర్ బైక్‌పై హైదరాబాదు నుండి స్వగ్రామమైన ఈటూరుకు వస్తుండగా ఫణిగిరి స్టేజీ సమీపంలో టిఎస్ 10 ఈఎం 9630 గల కారు ఎదురుగా ఢీకొట్టడంతో నడిపల్లి హరీష్ అక్కడికక్కడే మృతి చెందగా ఉప్పుల శివ తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసు వాహనంలో క్షతగాత్రున్ని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి



తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టడంతో సంఘటన స్థలానికి సిఐ శివశంకర్, ఎస్ఐ ముత్తయ్యలు చేరుకొని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా హాస్పటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చింతకింది మురళిని పరామర్శించిన డీసీసీబీ చైర్మన్

ఆలేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో 5వ వార్డుకు చెందిన ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో అల్ప గాయాలు కావడంతో మంగళవారం రోజున డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆత్మ కమిటీ చైర్మన్ జెల్లీ నర్సింహులు, ముదిగొండ శ్రీకాంత్, కుతటి అంజన్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

# విద్యార్థులకు చేయూత

మోతె, ఆగస్టు 29, ప్రభాతవార్త:



గ్రామస్తులు విద్యార్థులకు చేయూతనివ్వడం హర్షనీయమని ప్రధానోపాధ్యాయులు కె. రామనర్సయ్య, ఎన్ తిరుమల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో లైన్స్‌క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు కందిబండ దామోదర్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కందిబండ గోపి స్టీల్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు రాగి జావా త్రాగేందుకు ఇబ్బంది పడకుండా 85 మంది విద్యార్థులకు స్టీల్‌గ్లాస్‌లు పంపిణీ చేయడం జరిగింది. గ్లాసులు పంపిణీ చేయడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మండల అద్యక్షులు ఇండ్ల ధనమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి మధు

పెన్‌పహాడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త



బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా లింగాల గ్రామానికి చెందిన తాళ్లపెల్లి మధును ఎంపిక చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తాళ్లపల్లి మధు మాట్లాడుతూ తన ఎన్నికకు సంబంధించిన నియామక పత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అందించారని తెలిపారు. రానున్న ఎన్నికల ్లో బిజెపి బలోపేతానికి, సంకినేని వెంకటేశ్వరరావు గెలుపుకు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చేయూతనందిస్తానన్నారు. తన ఎన్నిక పట్ల సహకరించిన మండల అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షులు పోకల రాములు, పోకల వెంకటేశ్వర్లుకు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో ప్రజల అభీష్టం మేరకు కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజిలు, స్లాబ్ కల్వర్టులు, మంచి నీటి పైప్‌లైన్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ పలస మహాలక్ష్మి మలూ ్సర్‌గౌడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్న పూర్ణకు వినతిపత్ర ం అ ందజేశారు.



# అందరి ఆశీర్వాదాలు నాకు మిండుగా ఉన్నాయి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్ కన్ఫార్మ్ అయిన తరువాత తొలిసారిగా యాదగిరిగుట్టకు వచ్చిన ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి బైక్ ర్యాలీతో యాదగిరిగుట్టకు వచ్చిన ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. వడాయిగూడెం చౌరస్తా నుండి వైకుంఠ ద్వారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి స్వామి వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయ కొట్టి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షణ చేశారు. తదానంతరం గుండ్లపల్లి వద్ద గల లక్ష్మీనరసింహాస్వామి ఫంక్షన్‌హాల్‌లో ఆలేరు నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. . రాష్ట్రంలో అట్టడుగున ఉన్న దళిత వర్గానికి ఆర్థిక చేయూతను ఇచ్చేందుకు దళిత బంధును కేసీఆర్ తీసుకువచ్చారని, గ్రామాల్లో ఉన్న ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మధ్యలో ఓ కాంగ్రెస్ నాయకులు అడ్డంగా మాట్లాడుతున్నాడని, పల్లె నిద్ర అని చెప్పుకుంటూ ఏమేమో మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ నాయకుల వద్ద సబ్జెక్టు లేదని, మనం చేసింది ఎంతో ఉందని, కానీ చెప్పుకోవడం లేదని, కానీ ఇప్పుడు అందరికీ మనం చేసిమ అభివృద్ధి చెప్పుకోవాలి అని తెలిపారు. మూడు పంటలు పండించే కరెంట్ కావాలా మూడు గంటల కరెంట్ కావాలు ప్రజలు చెప్పాలన్నారు. ఈ నియోజకవర్గంలో 534 చెరువులను బాగుచేశామని, కరువు నేలగా ఉన్న ఆలేరును సాగు జలాలతో సస్యశ్యామలంగా చేస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం చెరువులను మిషన్ కాకతీయ పథకంతో 534 చెరువులను బాగు చేసుకున్నామని, 26 చెక్ డ్యామ్‌లు చేసుకున్నామని, 4 మినీ ట్యాంక్ బండ్లు ఏర్పాటు చేశామని అన్నారు. సాగు నీళ్ళ కోసం ఎన్ని తంటాలు పడ్డామో తెలుసున్నారు. ఒక్కప్పుడు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, నేడు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు రాజుగా మారుతున్నారని అన్నారు. 2014కు ముందు 32వేల ఎకరాల సాగు ఉండేదని, కానీ నేడు 2.26లక్షల ఎకరాల సాగులోకి వచ్చిందన్నారు. కాళేశ్వరం ద్వారా సీఎం కేసీఆర్ సాగు నీరు అందిస్తున్నారు అని తెలిపారు. 50 టిఎంసీల మల్లన్న సాగర్ రిజర్వాయర్ ఏర్పాటు చేశారని, దీనితో కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా బొమ్మలరామారం, తుర్కపల్లి 30 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. గుండాల మండలానికి హరీష్ రావు సహకారంతో నవాబుపేట రిజర్వాయిర్ ద్వారా 4 దఫాలుగా గోదావరి జలాలు అందించామని, రాజాపేట మండలానికి ప్యాకేజీ 15 గంధమల్లపైన డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా నీళ్లు అందించబోతున్నామని, ఇందుకు రూ.12.50 కోట్లను సీఎం కేసీఆర్ మంజూరి చేశారని, త్వరలోనే రైతులకు పరిహారం అందిస్తామని తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఇప్పటికే 55 నూతన గ్రామపంచాయతీల భవనాలు నిర్మాణం చేసుకున్నామని, మరో 7 పంచాయతీ భవనాలు నిర్మించుకోబోతున్నామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ చేతులెత్తి నమస్కరిస్తూ మరొకసారి ఆశీర్వదించి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి




## ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**గుండాల ప్రభాతవార్త:**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో వ్యవహరించి వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్‌రెడ్డి, ఆనంతారం సర్పంచ్ తుమ్మ దేనీస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

ఎలాంటి పరీక్షలు లేకుండా సెకండ్ ఏఎన్ఎంలందరిని రెగ్యులర్ చేయాలని బిజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు మద్దతు ప్రకటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 1520 ఏఎన్ఎం పోస్టుల నోటిఫికేషన్‌ని తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. 20 సంవత్సరాల నుండి నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, 20 సంవతసత్రాల క్రితం నేషనల్ హెల్త్ మిషన్‌లో ఏఎన్ఎంలుగా చేరిన వారందరూ ఏజ్ బార్ అయ్యి అర్హత పరీక్షకు కూడా అప్లై చేయలేని విధంగా ఉన్నారని, అటువంటి వారిని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. 2007 బ్యాచ్‌లో ఎన్‌హెచ్‌ఎంలో చేరిన చాలా మందికి వయస్సు అయిపోయిందని, ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విధంగా వారికి వయస్సు ఎక్కువగా ఉందని, అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి నోటిఫికేషన్ రద్దు చేస్తూ



నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఫస్ట్ ఏఎన్ఎంలతో సమానంగా ఉద్యోగం చేస్తూ సేవలను అందించారని అటువంటి వారిని ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని, వారికి న్యాయం జరిగే వరకు అవసరమైతే ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ముఖ్యమంత్రి కేసిఆర్ ఇంటికి ముట్టడించడానికి బిజేపీ పార్టీ తరుపున పోరాడుతానని నారాయణరెడ్డి అన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా ఒన్ కే రన్, ర్యాలీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త ::**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం (ఎం) విద్యార్థులకే ఒక్ కే రన్, క్రీడా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే శారీరక వికాసం ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యాయామ విద్య పట్ల శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ రక్తదానం చేయండి

**మోత్కూరు ప్రభాతవార్త:**



రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇండియన్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరులో రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అనేక వ్యాధులకు దూరంగా ఉండోచ్చని పేర్కొన్నారు. అర్హత గల ప్రతి యువతీ యువకులు రక్తదానం చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్‌పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు ఏ.సత్తయ్య, గాదె వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ అధ్యక్షుడు సత్యనాథ్, మెట్టు మంగేష్, ఉపాధ్యాయులు టి.ఉప్పలయ్య, జి.శ్రీనివాస్, నర్సయ్య, అనిల్, చేపూరి ప్రసాద్, బుగ్గయ్య, సుబ్రహ్మణ్య శర్మే తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా బీర్ల ఫౌండేషన్

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండల కేంద్రంకు చెందిన వనం వెంకటేశ్వర్లు బతుకుదెరువు కోసం హైద్రాబాద్‌కు వెళ్ళగా అక్కడ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని స్వగృహానికి తీసుకురాగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాసా లక్ష్మారెడ్డి మృతుని స్వగృహంలో భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలు మృతుని కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పంజాల నర్సయ్య, పైళ్ళ గోపాల్‌రెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, పాశం వెంకట్‌రెడ్డి, పాశం అనంతరెడ్డి, చెరుకు విష్ణు, లోడి శ్రీశైలం, రంగ శ్రీను, మన్నం మోహన్‌రెడ్డి, చిత్తర్ల అనిల్, యాస రవి, కోరే యాదగిరి, ఎం.డీ.జహంగీర్, రాజమల్ల బలరాం, రాచమల్ల రవి, వనం చంద్రయ్య, శ్రీశైలం రాజు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు ఆర్టీసీ సంస్థ శుభవార్త

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**




రాఖీ పౌర్ణమికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలకు టీఎస్ఆర్‌టీసీ శుభవార్త చెప్పింది. ఆడపడుచుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్కీ డ్రా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు యాదగిరిగుట్ట డీపో మేనేజర్ బంధారం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన మహిళలకు ఆకర్షణీయమైన రూ.5.50లక్షల విలువల గల బహుమతులు అందించి వారి పట్ల సంస్థకున్న గౌరవభావాన్ని ప్రకటించనుంది. ప్రతి రీజియన్ పరిధిలో ముగ్గురికి చొప్పున మొత్తం 33 మందికి బహుమతులను ఇవ్వనుంది. ఈ నెల 30,31 తేదీల్లో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలందరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చునని, ప్రయాణం పూర్తయ్యాక టిక్కెట్ వెనుకల వారి పేరు, వారి ఫోన్ నెంబర్‌ను రాసి వాటిని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లలో వేయాలని, ఆ డ్రాప్‌బాక్స్‌లను ఒక చోటికి చేర్చి ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా నిర్వహించి ముగ్గురి చొప్పున విజేతలను అధికారులను ఎంపిక చేస్తారని వివరించారు. ముఖ్య అతిదుల చేతిలో మీదుగా విజేతలకు బహుమతులను అందజేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ 04069440000, 04023450033ను సంప్రదించాలని వారు సూచించారు.

# స్వయంభు శివపార్వతులకు లడ్డుపాట ద్వారా రూ.3 లక్షల 8వేలు రాబడి

మేళ్ళచెరువు ఆగస్ట్ 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం జరిగిన లడ్డు ప్రసాదములు, కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు పొందేందుకు జరిగిన బహిరంగ వేలంపాటలో దేవాలయమునకు రూ.3 లక్షల 8వేలు రాబడి వచ్చింది. 1.11.2023 నుంచి 31.10.24 వరకు సంవత్సరం కాలంపాటు ఆలయ ప్రాంగణంలో లడ్డు పులిహోర ప్రసాదములు, కొబ్బరికాయలు, పూజాసామాగ్రి, పూలు, పండ్లు అమ్ముకునేందుకు రూ.3లక్షల 8వేలతో పాటదారులు హక్కు పొందారు. ఈ సంవత్సర కాలంలో మహాశివరాత్రి 5రోజుల జాతరలో అమ్ముకునేందుకు వీరికి ఎలాంటి హక్కులు ఉండవు. మిగతా సంవత్సరకాలం అంతా అమ్ముకునేందుకు హక్కులు లభించాయి. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు రమేష్, గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, శ్రీనివాసరావు, సీత, సుధాకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, శ్యాంసుందర్‌రెడ్డి, గణేష్‌తోపాటు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




# వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరెలు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా గోసేవ చేసి స్థానిక ఎస్‌ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో సూర్యాపేటలోని శ్రీఅన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్ట్ వికలాంగ ఆశ్రమం వారి కోరిక మేరకు దుప్పట్లను, చీరెలను అందజేశారు. ఒక నిరుపేద కుటుంబానికి రూ.1000లు విరాళంగా ఇచ్చారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి, వాసవి అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పద్మ, వనితా క్లబ్ కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరి నటరాజు, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.



# 31నే రాఖీ పండుగ జరుపుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త

ఈ సంవత్సరం రాఖీ పండుగను ఈనెల 31న గురువారం రోజున జరుపుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ మంగళవారం తెలిపారు. ఈనెల 30న జరుపుకోవాలా లేక 31న జరుపుకోవాలా అన్న సందిగ్ధంలో ఉన్న నేపధ్యంలో ఆయన ఈ విషయం తెలియజేశారు. ఉదయం సూర్యోదయం పూర్వం తెల్లవారుజామున ఏ తిథి ఉంటుందో ఆదేరోజు మొత్తం తిథి వర్తిస్తుందని, కావున 31 గురువారం రోజు రాఖీ పౌర్ణమి పండుగను జరుపుకోవాలని ప్రజలు ఆరోజు ఏ సమయంలోనైనా రాఖీని కట్టుకోవచ్చని తెలిపారు.

# రైతులకు షరతులు లేకుండా నూతన రుణాలు ఇవ్వాలి

## - బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త

రుణమాఫీ పొందిన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా నూతన పంట రుణాలు ఇవ్వాలని బిఎస్‌పి సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్‌డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్లలో బహుజన్ సమాజ్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటరుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ బ్యాంకు వాళ్ల వడ్డీ కిందనే జమ చేసుకొని డబ్బు తిరిగి ఇవ్వని పరిస్థితి. ప్రభుత్వం 2014 నుండి 18 సంవత్సరం లోపల అప్పు తీసుకున్న వారికి రుణమాఫీ ప్రకటించింది కానీ 2014 నుండి తీసుకున్న అప్పు వడ్డీ కింద సంవత్సరానికి ఒకసారి రెన్యూవల్ చేసుకొని అప్పు ఇచ్చి మళ్లీ వాళ్లే జమ చేసుకున్న పరిస్థితి. నేడు ప్రభుత్వం రూ.లక్ష మాఫీ ప్రకటించిన తర్వాత మళ్లీ కొత్త రుణాలు తీసుకోమని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ బ్యాంక్ వారు కొత్త పంట రుణాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. కొర్రీలు పెట్టి రెగ్యులర్‌గా వడ్డీ చెల్లించలేదని ఎకరానికి ఒక్కొంటికి రూ.70వేలు ఇవ్వలేమని, రూ.25వేల నుండి రూ.30 వేలు ఇస్తామని బ్యాంకు వారు అనేక కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, బ్యాంక్ వాళ్ల పరిశీలించి రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇచ్చేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిలకర రామస్వామి, మండల అధ్యక్షులు తకెళ్ల నాగార్జున, రైతులు పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

తుంగతుర్తి 29 ప్రభాతవార్త



మండల కేంద్రం నుంచి ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులను మంగళవారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో గాజుల యాదగిరి, ఎల్లబోయిన భిక్షం, ముత్యాల వెంకటేశ్వర్లు, హనుమయ్య, వెంకన్న, చెవ్వ వెంకన్న, నరేందర్, నాగరాజు, శ్రీకాంత్, నవీన్, అనిల్, వెంకటేష్, సైదులు తదితరులు ఉన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త

గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందని పిఆర్‌టియు నేరేడుచర్ల మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నేరేడుచర్ల పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాల్టీపరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గురుకుల పాఠశాల సమయాన్ని మార్చాలని, ఉపాధ్యాయులకు నైట్‌డ్యూటీ తొలగించాలని, వీరి సమస్యలను జిల్లా శాఖ ద్వారా రాష్ట్ర శాఖకు తెలియజేస్తూ సమస్యల సాధన పట్ల పిఆర్‌టియు సంఘం ముందుభాగాన ఉంటుందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు పి.వెంకటప్పయ్య, ఆర్.వెంకన్న, ఆర్.వెంకన్న, ఓం ప్రకాశ్, టి.రాములు, పి.ఉపేందర్, ఎ.ఆయోధ్య, పి.సోమయ్య, మేరీ సాగర్, జ్యోతి, రజిని సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి రమావత్ దీప్లానాయక్, జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, మండల నాయకులు సిహెచ్.వెంకన్న, ఎం.సైదులు, డి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి

శాలిగౌరారం 29 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న వారికి గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య 16 మందికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు అశోక్, అనిల్, వేమారెడ్డి, వెంకన్న, నాగరాజు, వాణి, అంజలి, నరేందర్, మహేష్, జాన్, సైదులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణకర్తకు ఘన సన్మానం

నూతనకల్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఇటీవల నిర్మించిన గ్రామ దేవత శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం, విగ్రహ ప్రతిష్టాపనకు సహకరించి దాదాపు 50 లక్షల వ్యయంతో ఆలయ నిర్మాణం చేసి పండుగను విజయవంతంగా నిర్వహించేంత వరకు నేనున్నానంటూ ముందుండి నడిపించిన నిర్మాణ కర్త ఏనుగుతల వసంత చంద్రయ్య దంపతులను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సోమవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామం మీద మక్కువతో ఎంత ఎదిగిన పుట్టిన ఊరును మరవకుండా ప్రేమతో వచ్చి గ్రామ దేవత ఆలయ నిర్మాణానికి నడుం బిగించి ఆలయాన్ని వైభవోపేతంగా ఏర్పాటు చేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, ఎంపిటిసి గాదుదుల రజిత లింగరాజు, ఉప సర్పంచ్ ఇరుగు లక్ష్మమ్మ వీరస్వామి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లమ్మ మృతి బాధాకరం

నూతనకల్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఆకుల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధకరమని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బద్దం ప్రశాంత్, మొగుల వెంకన్న, మధు, సైదులు, ఫజ్జుల్, మల్లారెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

# క్రీడలతో మానసిక



నాగారం 29 (ప్రభాతవార్త)

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. మంగళవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ అండర్-14, అండర్-17 విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీలో పాల్గొనాలని సూచించారు. ఆటల పోటీలో పాల్గొనే విద్యార్థులకు గుంతకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం భోజన వసతి కల్పించి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ శోభరాణి, ఎంఈఓ బాలునాయక్, ఎస్ఐ ముత్తయ్య, పాఠశాల చైర్మెన్లు సునిత, మల్లేష్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడలు ప్రారంభం



జాజిరెడ్డిగూడెం 29 (ప్రభాతవార్త)

క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ఎంపిఓ సందీప్‌కుమార్, ఎస్ఎంసి చైర్మెన్ మామిడి నాగరాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు హరిప్రసాద్, పిఈటీలు సోమయ్య, రవి, సైదులు, లలిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టే జానయ్యపై కేసులను ఎత్తివేయాలి

తిరుమలగిరి 29 (ప్రభాతవార్త)

వట్టే జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం, బిసి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్, హనుమంతు యాదవ్, కిరణ్ యాదవ్ మాట్లాడుతూ బహుజన బిడ్డగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నాడనే ఉద్దేశంతో అగ్రవర్ణాలకు చెందిన మంత్రి జగదీష్‌రెడ్డి జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. బహుజన బిడ్డలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో అనేక కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేసిన మా బహుజనులు ఏనాడు భయపడలేదని బహుజన బిడ్డల పోరాట త్యాగాల ఫలితం వల్లనే తెలంగాణ రాష్ట్ర వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు అణిచివేతకు గురవుతున్నారని ప్రస్తుత తరుణంలో బహుజన బిడ్డలను బానిసలుగా చూస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా పనిచేయుటకు ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల బిడ్డలు కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. వట్టే జానన్నపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని లేని యెడల మంత్రి జగదీష్‌రెడ్డి బహుజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జానన్న గతంలో అక్రమాలు చేసి ఉంటే మంత్రి తన పార్టీలోకి ఏలా రానిచ్చాడని బిఆర్ఎస్‌లోకి వచ్చిన తర్వాత అక్రమాలు చేస్తే మంత్రి అందతో చేసినట్లేగా ఒకసారి విజ్ఞత కలిగిన సూర్యాపేట



నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జగదీష్‌రెడ్డి అగ్ర కుల అహంకారంతో అణిచివేతకు గురైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బిడ్డలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వెంటనే జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాంప్రభు, మల్లయ్య, మహేష్, ఉప్పలయ్య, శ్యామ్, శ్రీశైలం, విష్ణు, లింగయ్య, కొమురమ్మ, పద్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చీరల పంపిణీ

తిరుమలగిరి 29 (ప్రభాతవార్త)



రాఖీ పౌర్ణమి సందర్భంగా తిరుమలగిరి మార్కెట్‌లో పనిచేస్తున్న మహిళ సోదరీమణులకు మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్ మంగళవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్‌లో పనిచేస్తున్న ప్రతి మహిళకు ఒకే రకమైన చీరలను రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంత ఖర్చులతో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, శ్రీలత, సరిత, ప్రియలత, మార్కెట్ డైరెక్టర్ లింగయ్య, భిక్షం, మహేందర్, కందుకూరి లక్ష్మయ్య, తెడ్డు భాస్కర్, మార్కెట్ సిబ్బంది, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన ఎంపిపి

తిరుమలగిరి 29 (ప్రభాతవార్త)



మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెస్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఎస్‌జిఎఫ్ క్రీడలను ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం శరీర దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులకు భోజన సదుపాయాలను ఎస్‌జిఎఫ్ ఫౌండేషన్ చైర్మెన్ మల్లికార్జున, ఆలయ కమిటీ చైర్మెన్ ముత్తినేని సత్యం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, సర్పంచ్ కొమ్ము వెంకన్న, ఎంపిటిసి ధరావత్ రంగమ్మ, ఎంపిఓ మారయ్య, ఎంఈఓ శాంతయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రావణ్, పున్నయ్య, పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త



# వజ్జె సోమమ్మ మృతికి నివాళులు

జాజిరెడ్డిగూడెం 29 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన వజ్జె సోమమ్మ మంగళవారం మృతి చెందింది. ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ సోమమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వజ్జె వీరయ్య, నరహరి, తెలంగాణ సాంస్కృత సారధి మేడిపల్లి వేణు, వజ్జె వెంకన్న, వజ్జె శ్రీను, వెంకన్న, సంతోష్, లింగయ్య తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు

నాగారం 29 (ప్రభాతవార్త)



18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే యువతి యువకులకు సెప్టెంబర్ 2,3 తేదిలలో గ్రామాల్లోని పోలింగ్ బూతుల వద్ద ప్రత్యేక ఓటు హక్కు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 01 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతి యువకులు కూడా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ షాహీన బేగం, ఆర్ఐ లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడి నియామకం

శాలిగౌరారం 29 (ప్రభాతవార్త)



మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన యంపల్ల పురుషోత్తంరెడ్డిని ఆమ్ ఆద్మీ పార్టీ రైతు సంఘం అధ్యక్షులుగా నియమిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డా.దిద్ది సుధాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకపత్రాన్ని పార్టీ కోర్ కమిటీ మెంబర్ తిరుమలరావు మంగళవారం పురుషోత్తంరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖేలో ఇండియా స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైన మామిడి పవన్

జాజిరెడ్డిగూడెం 29 (ప్రభాతవార్త)



ఖేలో ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల కోదాడలో నిర్వహించిన కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మామిడి పవన్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపిక అయ్యారు. ప్రస్తుతం మామిడి పవన్ జాజిరెడ్డిగూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు.

# ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

**- పలు డిమాండ్లతో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్**



*మునుగోడు ఆగస్ట్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో గత సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండల డిప్యూటి తహసిల్దార్ నేలపట్ల నరేష్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టిడిపి మండలనాయకులతో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికలలో మేనిపెస్టో, ఇతర సందర్భాలలో రైతులకు, నిరుద్యోగులకు, మహిళ లకు, గిరిజనులకు, దళితులకు, అన్ని వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు కట్టిస్తామని హామీ ఇచ్చారని కొన్ని ప్రాంతాలలో డబుల్ బెడ్‌రూం నిర్మాణం జరిగినప్పటికీ పేదలకు పంపిణీ చేయకుండా వదిలేశారని అన్నారు. ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5నుండి రూ. 6లక్షలు ఇస్తామని హామీఇచ్చి గృహలక్ష్మి పథకం ద్వారా రూ. 3లక్షలకే కుదించడం సమంజసం కాదన్నారు. నిరుద్యో గులకు ఉద్యోగావ కాశాలు కల్పిస్తామని, 2లక్షల పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి ప్రశ్నపత్రం లీకేజీ చేసి నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాట మాడుతుందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేస్తామని ఐదు సంవత్సరాలు అవుతున్నా పూర్తిస్థాయిలో అమలు చేయ లేదన్నారు. దీంతో బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ చేయకపోవడం వలన రైతుల ఖాతాలను డిఫాల్టర్‌గా చేశారన్నారు. బ్యాంకులు వడ్డీ మీద వడ్డీ వేయడంతో పంట రుణానికి రెట్టింపు స్థాయి అప్పు తిరిగి ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీకి వడ్డీకి కూడా సరిపోలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. భూ సమస్యలకు సర్వరోగనివారిణి అని ప్రతిష్టాత్మకంగా ధరణి వెబ్‌సైట్‌ను ప్రారంభించారని దీనిలో ఉన్న లోపాలను సరిచేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. డబల్ రిజిస్ట్రేషన్ తో ఘర్షణలు, ఆత్మహత్యలు, హత్యలకు దారి తీస్తాయని అన్నారు. సుమారు 23 లక్షల భూమిని నిషేధిత జాబితాలో చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కిన అప్పారావు, గట్టుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు నెట్టు శ్రీకాంత్, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి కొలను వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు మొగుదాల లక్ష్మీనారాయణ, పొడ పంగి సైదులు, ఇటుకలపట్టి ఆరోగ్యం, పందుల నర్సింహ, కొమ్మినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులకు టికెట్ ఇచ్చే ప్రసక్తే లేదు

**- కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన పున్న కైలాష్ నేత**

**- అధిష్టానం ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తుంది.. స్రవంతి**



*మునుగోడు ఆగస్ట్ 29 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మనుగడ ముఖ్యమని కమ్యూనిస్ట్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో టికెట్ ఇచ్చేది లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత అన్నారు. మునుగోడు మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇంఛార్జ్ పాల్వాయి స్రవంతిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కైలాష్ నేత మాట్లాడుతూ మునుగోడులో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. కమ్యూనిస్టుల కు టికెట్ విషయంలో కార్యకర్తల అభిప్రాయాలను అధిష్టానం గౌరవిస్తుందనే నమ్మకం ఉందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో 80సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గ ఇంఛార్జ్ పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ గత ఉప ఎన్నిక ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసి డబ్బు, మద్యంతో ఓట్లను రాబట్టుకొని గెలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీకి 24వేల ఓట్లు పడ్డాయంటే కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంకల్ప సిద్ధి మాత్రమేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రాధాన్యత లేద ని కేవలం 7గురు మహిళలకు మాత్రమే టికెట్లు కేటాయించారన్నారు. ఈ కార్య క్రమంలో ఓబిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి రమేష్, ఐఎన్‌టియుసి అధ్యక్షులు బడేసాబ్, మునుగోడు ఓబిసి సెల్ చైర్మన్ పగిళ్ల రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయపర్తి లింగయ్య, నాయకులు మేకల శ్రీనివాసరెడ్డి, గాదపాక అంజయ్య, బండి హనుమంతు, మంచుకొండ సంజయ్, జిట్టగోని మల్లేష్, ఆరెళ్ల సైదులు, కాటం వెంకన్న, సాగర్‌రెడ్డి, చామకూరి ప్రబాకర్‌గౌడ్, శంకర్, దండు నరసింహ, సాయిరాం, హైమద్, జాన్‌రెడ్డి, నాగార్జునగౌడ్, శ్రీనివాసరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలతో టిఆర్ఎస్ గెలుపు తథ్యం

*మర్రిగూడ, ఆగస్టు 29 ప్రభాతవార్త*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే మూడవసారి కెసిఆర్‌ను ముఖ్య మంత్రిని చేయడం తథ్యమని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2023 వరకు ప్రజా సంక్షే మాలు అమలు చేయడంలో నిరు పేదల పట్ల ప్రత్యేకంగా నిరుపేదలను ఆదుకోవడంలో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా కెసిఆర్ నిలిచారన్నారు. రైతు సంక్షేమ పథకాలతో పాటు ఫించన్లు, మౌళిక సదుపాయాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం ఖాయమన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా బట్టు వెంకన్న

*మర్రిగూడ, ఆగస్టు 29 ప్రభాతవార్త*

మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బట్టు వెంకన్న నియమితులయ్యారు. మంగళవారం హైద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్‌వి లక్ష్మి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించిన అధ్యక్షులు, నియామకానికి సహకరించిన స్టేట్ పిఆర్‌వో బెజ్జాల యాదగిరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సభ్యులు సుధీర్, నరేందర్ ఉన్నారు.



## మునుగోడు వార్త

# డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎంపిడివో ఆర్.భాస్కర్**

*మునుగోడు ఆగస్ట్ 29 ప్రభాతవార్త*



మండల ప్రజలు డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో ఆర్.భాస్కర్ అన్నారు. మంగళవారం ఆవాస గ్రామమైన తుర్కగూడెంను డెంగ్యూ సోకిన వ్యక్తితో పాటు తన తల్లిదండ్రులకు కూడా పరీక్షలు నిర్వ హించగా డెంగ్యూ నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. గ్రామాన్ని సందర్శించి మురికి కాలువలలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో శానిటేషన్ చేయించి బ్లీచింగ్ పౌడర్‌చల్లారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ దోమల వల్ల డెంగ్యూ వ్యాధి సోకుతుందని జ్వరము, తలనొప్పి, వాంతు లు, కండరాల నొప్పి వస్తాయన్నారు. డెంగ్యూ వల్ల రక్తహీనత, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతుందని అన్నారు. అందువలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ డెంగ్యూ వ్యాధి సోకిన వారు త్వరితగతిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో తనిఖీ చేయించుకొని వైద్యుల సూచనలు పాటించాలన్నారు. అప్రమత్తతే ఆరోగ్యానికి ప్రధమ సూచిక అన్నారు. దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. దోమతెరలు వినియోగించడం అలవాటుగా మారాలన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ మహ్మద్ అజార్‌హైమద్, ఎంపివోసుమలతరెడ్డి, గ్రామపంచాయితీ కార్యదర్శి మురళీమోహన్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలని టిడిపి నాయకుల ధర్నా

*మర్రిగూడ, ఆగస్టు 29 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిటి తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం అర్హులందరికీ అందేలా చూడాలని రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు నిధులు పెంచాలని కోరారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ధరణిలో లోపాలను సవరించాలన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని, గిరిజనులు, మైనార్టీలకు ఇస్తామని ప్రకటించిన రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుప్పాల యాదయ్య, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి పగడాల లింగయ్య, కాసర్ల అంజయ్య, పంగ కృష్ణయ్య, కొట్టం జంగయ్య, యాదగిరి, కాసోజు బ్రహ్మాచారి, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

# 11వ విడత రైతుబంధు సంపూర్ణం

**-2.38 లక్షల మంది అన్నదాతలకు అందిన పెట్టుబడి సాయం**

*గుండాల ప్రభాతవార్త:*

11వ విడత రైతుబంధు సాయం పంపిణీ పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సీజన్‌లో రికార్డు స్థాయిలో 68.99 లక్షల మంది రైతులకు రూ.7,624.74కోట్లు పెట్టుబడి సాయం జమచేసింది. ఈ ఒక్క సీజన్‌లోనే 1.52 కోట్ల ఎకరాలకుపైగా భూమికి రైతుబంధు వర్తింపజేసింది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 11వ విడత రైతుబంధు నిధులు 2,68,460 మంది రైతులకు సుమారుగా రూ.304 కోట్ల నిధులు కావల్సినవి ఉన్నాయని, ఇట్టి వివరాలను జిల్లా వ్యవసాయ అధికారులు ట్రెజరీకి నివేదికలను పంపించారు. ఇందులో 2,38,460 మంది రైతులకుగాను రూ.270.95 కోట్లు 11వ విడత రైతుబంధు సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేయడం పూర్తయింది. ఇందులో అడ్డగూడూరు మండలంలో 9వేల 532 మంది రైతులకు గాను రూ.11,51,21,352, ఆలేరు మండలంలో 11,840 మంది రైతులకు గాను 13,25,43,587, గుండాల మండలంలో 13,491 మంది రైతుల గాను 15,17,94,074, మోత్కూరు మండలంంలో 9,813 మంది రైతులకుగాను 12,80,17,203, పోచంపల్లి మండలంలో 13,665 మంది రైతులకు రూ.15,24,61,237, భువనగిరి మండలంలో 18607 మంది రైతులకు గాను రూ.20,87,72,224లు బీబీనగర్ మండలంలో 11364ల మంది రైతులకు గాను రూ.11,53,23,18లు, భువన గిరి మండలంలో




18,67 మంది రైతులకు గాను రూ.20,87,72,224లు, బీబీనగర్ మండలంలో 113364 మంది రైతులకు గాను రూ.11,53,23,018లు, చౌటుప్పల్ మండలంలో 1656 మంది రైతులకు గాను రూ.18,27, 27687, నారాయణపురం మండలంలో 16, 469 మంది రైతులకు గాను రూ.17,66,44, 778లు, రామన్నపేట మండ లంలో 15779 మంది రైతులకు గాను రూ.19,03,13,855లు, వలిగొండ మండలంలో 23,199 మంది రైతులకు గాను రూ.28,49,40,885, బొమ్మలరామారం మండలంలో 13,348 మంది రైతులకు గాను 13,08,26,170, మోటకొండూరు మండలంలో 10,613 మంది రైతులకు గాను రూ.13,87,85,839 లు, రాజాపేట మండ లంలో 14,515 మంది రైతులకు గాను రూ. 17,23 ,38,988లు, తుర్కపల్లి మండలంలో 15538ల మంది రైతులకు గాను రూ.14,02,87, 181లు, యాదగిరిగుట్ట మండ లంలో 11,394 మంది రైతులకు గాను రూ.12 ,38,48,379లు, చొప్పున రైతు బంధు నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సీజన్‌లో రికార్డ్ స్థాయిలో 68.99 లక్షల మంది రైతులకు రూ.7,624.74?కోట్లు పెట్టుబడి సాయం జమ చేసింది. ఈ ఒక్క సీజన్‌లోనే 1.52 ఎకరాలకు పైగా భూమికి రైతుకు బంధు వర్తింపజేసింది. ఈ సారి పోడు రైతులకు కూడా పెట్టుబడి సాయం అందడం విశేషం. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసిఆర్ పెట్టుబడి సాయం అందించారు. ఇప్పటి వరకు మొత్తం 11 విడతలుగా ప్రభుత్వం రైతులకు రైతు బంధు పంపిణీ చేసింది. గత 10 విడతలతో పోల్చితే ఈ సీజన్‌లో రైతుల కంప్య భూమి విస్తీర్ణం పెరిగింది. ఇప్పటి వరకు ఒక సీజన్‌లో ఇదే అత్యధికం. గత యాసంగిలో సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 65 లక్షల మంది రైతులకు సంబంధించిన 1.46 కోట్ల ఎకరాలకు రూ.7,311,08 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఈ సారి పోడు రైతులకు కూడా తొలిసారిగా రైతు బంధు అందజేసింది. గత జూన్ 24న పోడు పట్టాల పంపిణీ చేపట్టిన ప్రభుత్వం 1,50,224 మంది పోడు రైతులకు 4 లక్షల ఎకరాలకు పట్టాలిచ్చింది. వీరం దరికి రైతు బంధు అందింది. రైతు కోసం మొదాటి రెండేండ్లు ఏటా రూ.10వేల కోట్ల వరకు ఖర్చు చేయగా .. ప్రస్తుతం ఆ మొత్తం రూ.15వేల కోట్లుకు పెరిగింది. 2020 -2021 నుండి ఏటా ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.15వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయిస్తూ రైతులకు సకాలంలో రైతు బంధు అందేలా చర్యలు తీసుకుంటుంది.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*కోదాడ రూరల్, ఆగష్టు 29 ప్రభాతవార్త*



జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, షీ టీమ్ ఇంచార్జి, సూర్యాపేట డీఎస్పీ నాగ భూషణం, కోదాడ డీఎస్పీ ప్రకాష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం కిట్స్ ఇంజనీరింగ్, ఎంఎస్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు షీ టీమ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళా బృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డయల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, భరోసా సెంటర్ గురించి, టోల్‌ఫ్రీ నెంబర్ గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట పాటల ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రాము, ఎస్ఐ రామాంజనేయులు, ఎఎస్ఐ మల్లేష్, షీ టీం హెడ్‌కానిస్టేబుల్ జాఫర్, భరోసా సెంటర్ లీగల్ అడ్వయిజర్ ఉష, కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, ఎంఎస్ నర్సింగ్ కళాశాల సీఈవో శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది హుస్సేన్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, వారి, కృష్ణ, గురులింగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపద వనాల స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

*మునగాల, ఆగష్టు 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని సంపద వనాల స్థలాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్. ప్రియాంక మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపద వనాల స్థలంలో మొక్కల పెంపకంలో ఆలస్యం చేయకుండా తక్షణమే మొక్కలు నాటాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్క రించాల న్నారు. అనంతరం జాతీయ స్థాయికి ఎంపికైన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని పరిశీలించారు. ప్రతి గ్రామపంచాయితీని తీర్చిదిద్దే విధంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎతైనా ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పనులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి సుందరి కిరణ్‌కుమార్, ఎపిడి పెంటయ్య, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొండపల్లి విజయమ్మ బాబు, కార్యదర్శి వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*శాలిగౌరారం 29 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గూని గంగరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తాము చేపట్టిన సమ్మె 34 రోజుల అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీ మేరకు విరమించడం జరిగిందన్నారు. సమ్మె విరమించి 20 రోజులు గడిచిన నేటికి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పంచాయతీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ప్రధానమైన డిమాండ్లను నెరవేర్చకపోతే మలి విడత సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు నాగేష్, ప్రధాన కార్యదర్శి సట్టు వెంకన్న, కోశాధికారి మల్లేష్, గౌరవాధ్యక్షులు సాయిలు, వీరయ్య, నాగరాజు, ఉపేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

**ఎమ్మెల్యే భగత్**

*హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 29:*



ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలం నెల్లికల్లు గ్రామ పంచాయతీ మూలతండా, మెగ్యాతండా, భోజ్యతండాలకు చెందిన పలువురు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మునావత్ హరి, నేనావత్ వష్య, నేనావత్ సురేష్, నేనావత్ భంగ్య, నేనావత్ కౌశ్య, ధనావత్ ముని తదితరులు ఉండగా, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుల పిడిగం నాగయ్య, జిల్లా నాయకులు కేతావత్ బిక్షనాయక్, పాండునాయక్, బాలునాయక్, మేకపోతుల కార్తీక్, జటావత్ రమేష్‌నాయక్, గణేష్, దనావత్ ఇశ్రీయ, సీత్యనాయక్, శ్రీరామ్, వడిత్య సీత్యనాయక్, అంగోతు హనుమంతు, అంగోతు ఈశ్వర్, మునావత్ రాము, కొత్తపల్లి శ్రీను, ఐరిగి గోపి తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులకు కేసీఆర్ సర్కార్ చేయూత

**300 మందికి బీసీ బందు చెక్కుల పంపిణీ**

*ఆలేరు, ఆగష్టు 29, ప్రభాతవార్త:*



కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి అండగా నిలిచి ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో వైఎస్ఎన్ గార్డెన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆలేరు ఆత్మకూర్, గుట్ట, రాజాపేట, బొమ్మలరామారం, గుండాల వివిధ మండలాలకు చెందిన 300 మంది లబ్దిదారులకు యాదాద్రి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, జెడ్‌పీటీసీ పల్ల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి చైర్మన్ గుత్తాను కలిసిన ఎమ్మెల్యే కంచర్ల

*నల్లగొండటౌన్ ఆగష్ట్ 29 ప్రభాతవార్త*



నల్ల గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తనను నల్ల గొండ శాసనసభ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ ప్రక టించిన తర్వాత మంగళ వారం జిల్లా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నల్లగొండ లోని వారి క్యాంప్ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛ ం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ అధ్ యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు యామ దయాకర్ తదితరులు ఉన్నారు.